90 సంవత్సరాల ప్రఖ్యాతిగాంచిన
కవిరాజీయ కీయన్ పేక్ & కంపెనీ
వారు తయారు చేయుచున్న
వసంతకుసుమాకరం
ఆయుర్వేదం, మూత్రకోశం, చెక్కెర (షుగర్)
వగైరా వ్యాధులకు ఉపయోగించి ఫలితమును పొందగలరు.
ఆక్సిలైడ్ బిజినెస్
P.B.No.116, విజయవాడ-1. ఫోన్: 74137

ఉదయం
304455
విజయవాడ
ఆదివారం
5-5-1974
THE ANDHRA PATRIKA
Regd. H / VJ. No. 49

PUBLISHED SIMULTANEOUSLY FROM MADRAS & VIJAYAWADA

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

సంపుటం : 61
సంచిక : 33
పుటలు : 4
వెల : 18 పైసలు

వీనస్ ఎలెక్ట్రిక్ వాటర్ హీటర్స్
అత్యధిక వ్యవధిలో వేడినీరు, మన్నిక ఎక్కువ, అల్పు అత్యధిక
25 నుండి 100 లీటర్ల కెపాసిటీలో లభించును.
పద్మజా కమ్మర్షియల్ కార్పొరేషన్,
(H. O.) లబ్బీపేట, విజయవాడ—10.
బ్రాంచీలు: వైజాగ్, రాజమండ్రి, కాకినాడ, ఏలూరు & గుంటూరు.

పదవినుంచి తమిళనాడు హరిజన మంత్రిణి తొలగింపు

"మళ్ళా రైలే నమ్మెట! యివ్వడే చెప్పేయకూడదూ మీ చుట్టానికి పెట్టేబేడా సర్దేసుకోమనీ!"

మద్రాసు, మే 4 : శ్రీమతి సత్యవాణి ముత్తు తమిళనాడు హరిజన సంక్షేమ మంత్రిణి నేడు మంత్రిపదవినుంచి తొలగింపబడ్డారు.

నేటి మధ్యాహ్నం 2—45 గంటలకు రాజ్‌భవన్‌నుంచివెలువడిన పత్రికా ప్రకటనలో ముఖ్యమంత్రి సలహామీద తాను ఈ చర్య తీసుకున్నట్టు గవర్నరు వివరించారు.

శ్రీ సి. వి. ఎం. అన్నామలై శ్రీ ఎన్. రాజంగంలను కొత్త మంత్రులుగా నియమించినట్టుగా కూడా ఈ ప్రకటనలో వుంది.

శ్రీ అన్నామలై సాంఘిక సంక్షేమ శాఖ శ్రీ రాజంగం హరిజన సంక్షేమ శాఖ మంత్రులుగా వుంటారు.

శ్రీమతి ముత్తు తొలగింపు ఉత్తర్వు, ఇద్దరు కొత్త మంత్రుల నియామకం ఉత్తర్వు నేటినుంచి అమలులోకి వస్తాయి. కొత్త మంత్రుల ప్రమాణస్వీకరణ ఆదివారం ఉదయం 10 గంటలకు రాజభవన్‌లో జరుగుతుంది.

శ్రీమతి ముత్తు గృహానికి పి. టి. ఐ. విలేకరి టెలిఫోన్‌చేసి తెలిసికొనగా, తనకుఏలాంటి అధికార సమాచారంలేదని, అది అందిన తర్వాతనే ఏమైనా చెప్పగలమన్నారు.

—:o:—

న్యూఢిల్లీ, మే 4 : శ్రీ సిద్ధరామరెడ్డి, కర్ణాటకలోని గుల్బర్గా నియోజకవర్గంనుంచి లోక్‌సభకు ఎన్నికైన కాంగ్రెసు అభ్యర్థి నేడు లోక్‌సభలో ప్రమాణ స్వీకారం చేశారు.

రాష్ట్రపతికి విశ్రాంతి

ముస్సూరి, మే 4 : రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి మే 5 నుంచి 15 రోజులు ఇక్కడ ప్రశాంతంగా విశ్రాంతి తీసుకుంటారు. హర్యానా సర్క్యూట్ భవనంలో మకాం చేస్తారు. రాష్ట్రపతి ఇక్కడ వుండి విశ్రాంతి తీసుకొనడం అనేది ముస్సూరి చరిత్రలో ఇదే ప్రథమం.

మూడువేల ఉద్యోగాలు నష్టం:రాష్ట్రయువజన కాంగ్రెసు ఫిర్యాదు

హైదరాబాద్, మే 4 : జడు లక్షల ఉద్యోగాల పథకాన్ని పరిశ్రమలశాఖ మురగబెట్టిందన్న ఆరోపణగూర్చి దర్యాప్తు జరిపించాలని ఆంధ్రప్రదేశ్ యువజన కాంగ్రెసు కార్యవర్గం కోరింది.

కార్యవర్గం మొన్నరాత్రి ఇక్కడ సమావేశమై ఆమోదించిన ఒక తీర్మానం పరిశ్రమలశాఖ నిర్లక్ష్యాన్ని గర్హించింది. ఈ నిర్లక్ష్యం యమాలంగా రాష్ట్రానికి రావలసిన సుమారు మూడు వేల ఉద్యోగాలు నష్టమైనట్లు కార్యవర్గం తెల్పింది.

అందువల్ల ఉన్నతాధికార సంఘం ఒకటి ఈ విషయమై విచారణ జరపాలని యువజన కాంగ్రెస్ కోరింది.

పింఛన్‌కై స్వాతంత్ర్య యోధుల దరఖాస్తులు: పరిష్కారంలో జాప్యం

న్యూఢిల్లీ, మే 4 : పింఛన్ల కోసం స్వాతంత్ర్యయోధులు వారిపై ఆధారపడిఉన్న వారు పెట్టుకున్న దరఖాస్తులపై నిర్ణయాలకు రావడంలో అధికారులు జరుపుతున్న జాప్యం గూర్చి నిన్న దేశీయాంగశాఖ తాలూకు జబ్బో సంఘ సమావేశంలో ప్రస్తావన వచ్చింది.

చాలా దరఖాస్తులు అవరిష్కృతంగా ఉన్నాయనీ, ప్రభుత్వం ఈ విషయంలో కటినమైన వైఖరిని అవలంబిస్తున్నదనీ శ్రీ భగవత్‌జీ లజాద్ (కాంగ్రెసు) ఫిర్యాదు చేయగా పలువురు సభ్యులు ఆయన వాదాన్ని బలపరచారు.

దరఖాస్తులను సత్వరం పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు దేశీయ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి శ్రీ రామ్ నివాస్‌మిర్దా సభ్యులకుహామీయిచ్చినట్లు తెలిసింది

మళ్లీ రాష్ట్రపతి పదవికి శ్రీసంజీవరెడ్డి?

(స్వకీయ విలేఖరి)

బెంగుళూరు, మే 4: ఈ ఆగస్టుమాసంలో రాష్ట్రపతి పదవికి జరుగనున్న ఎన్నికలలో కొత్తకాంగ్రెసు అభ్యర్థిగా పోటీచేసేందుకు సంస్థాకాంగ్రెసు మాజీ నాయకుడు శ్రీ నీలం సంజీవరెడ్డి పేరు ప్రముఖంగా పేర్కొనబడుతున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది.

తిరుపతి వెడుతూ గత సోమవారంనాడు ఇక్కడకు వచ్చిన కాంగ్రెసు అధ్యక్షుడు దామోదరం సంజీవయ్యతో కర్ణాటక ముఖ్యమంత్రి శ్రీ దేవరాజఅర్సుతో సమాలోచనలు జరిపారు.

శ్రీశర్మ ఈ సందర్భంలో అందరు ముఖ్య మంత్రుల, పి. సి. సి.ల అభ్యర్థుల మద్దతు పొందడానికి ప్రయత్నిస్తున్నారట.

సమైక్య కాంగ్రెసు అభ్యర్థిగా శ్రీ సంజీవ రెడ్డిని నిల్చే విషయమై శ్రీ కామరాజ్ అభిప్రాయాలను తెలుసుకుంటున్నారు. (స్వ.వి.)

రైల్వే సిబ్బంది కోర్కెలు దశలవారీగా పరిష్కారం: ప్రధానికి ఫెర్నాండెజ్ లేఖ

న్యూఢిల్లీ, మే 4 : రైల్వే ఉద్యోగుల కోర్కెలను దశలవారీ పద్ధతిలో పరిష్కరించవలసిందిగా, ప్రధాన మంత్రికి, తెలుపుతూ వ్రాసిన ఒక లేఖలో, రైల్వే ఉద్యోగుల జాతీయ సమన్వయ కమిటీ అధ్యక్షులు శ్రీ జార్జి ఫెర్నాండెజ్ సూచించారని వేడు లోక్‌సభకు తెలియచేయబడింది.

రైల్వే ఉద్యోగుల కోర్కెలను దశలవారీగా తీర్చుటకు, వనరులు సమకూర్చుకోవటానికి సంబంధించి శ్రీ ఫెర్నాండెజ్ నిర్మాణాత్మకమైన సూచనలు కూడా చేశారు, అని సభవారికి శ్రీ మధు దండావతే సోషలిస్ట్ తెలియచేశారు.

శ్రీ ఫెర్నాండెజ్ వ్రాసిన లేఖ గురించి, ప్రజానీకానికి సంబంధించి అత్యవసరమైన ప్రాముఖ్యంగల అంశం అని పేర్కొంటూ శ్రీ దండావతే, యీ అంశం లేవనెత్తారు.

సమ్మెని జరగకుండా ఆపివేయాలి అని నాకు ఆసక్తివుంది, • దయచేసి జోక్యం చేసుకొనగలరు అని ప్రధాన మంత్రికి వ్రాసిన లేఖలో శ్రీ ఫెర్నాండెజ్ ముగింపు వాక్యంగా వ్రాశారని శ్రీ దండావతే పేర్కొన్నారు.

రైల్వేల పరిస్థితిని గురించి వాయిదా తీర్మానాన్ని లేవనానికిగాను, శ్రీ జ్యోతిర్మయి బోసు సి. పి. ఐ. ఎమ్ విఫల యత్నం చేశాక శ్రీ దండావతే శ్రీ ఫెర్నాండెజ్ చేసిన కొత్త ప్రతిపాదనలు సభలో లేవనెత్తారు. వాయిదా తీర్మానాన్ని సభాపతి, ఇదివరకే సభలో చర్చించటం జరిగిన అంశానికి సంబంధించిందని చెప్పి చర్చకి తీసుకొనుటకు నిరాకరించారు.

శ్రీ ఫెర్నాండెజ్ చేసిన కొత్త ప్రతిపాదనలను, కాంగ్రెసు సభ్యులు తమని మాట లాడనీయకుండా అణచివేయటానికి ఎంతగా ప్రయత్నించేసినప్పటికీ, అరగంటపైగా ఆ ప్రతిపాదన గురించి చర్చించటంలో, ప్రతిపక్ష సభ్యులు కృతకృత్యులయినారు.

సమ్మె నోటీసుని ఉపసంహరించటం జరిగితే తప్ప శ్రీ ఫెర్నాండెజ్ లేఖపై చర్చ జరుగుటకుగానీ, ఆ ప్రతిపాదికపై సంప్రతింపులు జరపటంగానీ వీలుపడదు, అని శ్రీ వసంత్ సాఠే (కాంగ్రెసు) అన్నారు.

శ్రీ ఎ. బి. వాజపేయీ (జనసంఘ) ఈ లేఖ కొత్త పరిస్థితిని తీసుకువచ్చింది, దీనిపై రైల్వే మంత్రి సభలో ఒక ప్రకటనచేసి తీరాలి, అన్నారు.

శ్రీ జ్యోతిర్మయిబోసు (సి. పి. ఐ. ఎం.) శ్రీ ఫెర్నాండెజ్‌లేఖ, యీ సమస్య పరిష్కారానికి కొత్త పుంతలని చూపెడుతున్నది, ఈ విషయమై సభవారికి, ప్రభుత్వం భావాలు ప్రకటించబడాలి అన్నారు.

శ్రీ కె. లక్కప్ప (కాంగ్రెసు) శ్రీ ఫెర్నాండెజ్ ప్రతిపాదనపై చర్చ జరగటాన్ని వ్యతిరేకించారు. శ్రీ ఎస్. ఎమ్. బెనర్జీ సి. పి. ఐ., శ్రీ ఫెర్నాండెజ్‌తాజా ప్రతిపాదనపై ప్రధాన మంత్రి ప్రకటనచేసి తీరాలి, అన్నారు.

శ్రీ ఏ. పి. శర్మ కాంగ్రెసు యీ ప్రతిపాదనలవల్ల రైల్వే సమ్మెకి సంబంధించినంతవరకు కొత్త పరిస్థితి ఏమీ ఏర్పడలేదు, అన్నారు. సమ్మె చేయాలనే పట్టుదలగలవారు, విధ్యుక్త ధర్మానికి కట్టుబడివున్న కార్మికులను భయపెట్టడం బెదిరించటం చేస్తున్నారు, అని కూడా ఆయన ఆరోపించారు.

శ్రీ వీలూమోడి(స్వతంత్ర) వివాద పరిష్కారానికి సంప్రతింపులుజరపటానికి సంబంధించి సరతులని నిర్దేశించినందుకు, రైల్వేమంత్రిని విమర్శించారు.

శ్రీ ఫెర్నాండెజ్ పిటిషన్ విచారణ వాయిదా

న్యూఢిల్లీ, మే 4 : శ్రీ జార్జి ఫెర్నాండజ్, అఖిలభారతరైల్వేసమెన్ ఫెడరేషన్‌అధ్యక్షుడు అంతరంగిక భద్రతా చట్టంకింద డిటెన్షన్‌లో వుంచడాన్ని సవాలుచేస్తూ దాఖలు అయిన హెబియస్ కార్పస్‌పిటిషన్‌పై ప్రాథమిక విచారణను ఢిల్లీ హైకోర్టువారు వచ్చేమంగళవారానికి వాయిదా వేశారు.

శ్రీ ఫెర్నాండజ్ సతీమణి శ్రీమతి లైలా కబీర్ ఫెర్నాండజ్ ఈ అర్జీని దాఖలు చేశారు.

అంతరంగిక భద్రతా చట్టంకింద ఒకరిని డిటెన్షన్ చేసినప్పుడు, అయిదురోజులలోగా డిటెన్షన్ కారణాలు చెప్పవలసివుంది. ఆలోగా అర్జీ విచారణ సరికాదంటూ వచ్చే మంగళవారానికి విచారణకు కోర్టువారు వాయిదా వేశారు.

పోలీసు బందోబస్తుతో ముఖ్యమైన రైళ్ళ నడక

మద్రాసు, మే 4: పోలీసు దళాలున్న రైళ్ళను సహాయంగా పంపుతూ మద్రాసు సెంట్రల్ నుండి, ఎగ్మూరు నుండి దూర ప్రాంతాలకు పోయే కొన్ని ముఖ్యమైన మెయిల్, ఎక్స్‌ప్రెస్ రైళ్ళను నడపటానికి దక్షిణరైల్వే అధికారులు నిర్ణయించారు.

మద్రాసు శివార్లలో విద్యుత్ రైళ్ళు, మీటర్‌గేజి బ్రాడ్‌గేజి రైళ్ళను కొద్ది సంఖ్యలో నడపటానికి ఒక షెడ్యూల్‌ను కూడా అధికారులు తయారు చేశారు.

రైల్వే ప్రతినిధి నేడు విలేఖరులతో ప్రసంగిస్తూ రైల్వే ఉద్యోగుల పై జరిగిన దమనకాండను ఖండిస్తూ మద్రాసు—మధురై మెయిల్ అండర్ గ్రౌండ్‌ను పెరంబూరు వద్ద బయటకు లాగి కొట్టారనీ,ఆయన ఎముకలు విరిగాయనీ, ఆయనను ఆస్పత్రిలో చేర్చారనీ తెలిపారు.

నేటి ఉదయం మద్రాసు సెంట్రల్ స్టేషనుకు హావ్రా—మద్రాసు మెయిలు, మంగళూరు— మద్రాసు మెయిల్, కాకినాడ—మద్రాసు సర్కార్ ఎక్స్‌ప్రెస్‌లు మటుకే వచ్చాయి. బృందావన్ ఎక్స్‌ప్రెస్, దాదర్ ఎక్స్‌ప్రెస్‌లు ఆగస్యంగా బయలుదేరాయి.

"ఒక వింత సర్కస్"

న్యూఢిల్లీ, మే 4 : కేంద్రమంత్రి వర్గం, రకరకాల వెకిలిచేష్టలుచేసే వింత మృగాలుగల సర్కస్ బృందం వంటిదని జనసంఘ నాయకుడు శ్రీ అటల్‌బిహారీవాజ్‌పేయి నేడు లోక్ సభలో ప్రసంగిస్తూ వ్యాఖ్యానించారు.

"పేటిలో కొన్ని పెంపిలనం గలవి. కొన్ని చురుకైనవి. కొన్ని పెంపుడివి. కాగా మరికొన్ని భయంకరంగా కనిపించేట్లు ప్రయత్నిస్తున్నాయి" అని శ్రీ వాజ్‌పేయి వర్ణించారు.

ఈజంతువులన్నింటిని ప్రత్యక్షంగా కనిపించని కొరడా ఒకటి అదుపు చేస్తున్నది. ఈ కొరడా జళిపింపు ఆడపా తడపా వినిపిస్తునే వుంటున్నది" అని జనసంఘ నాయకుడు అన్నప్పుడు సభ నవ్వులతో మారుమోగింది.

450 కోట్ల చిన్నపొదుపు

న్యూఢిల్లీ, మే 4 : 1973—74 లో రికార్డు స్థాయిలో చిన్న మొత్తాల పొదుపు జరిగినట్లు కేంద్ర ఆర్థిక ఉపమంత్రి శ్రీమతి సుశీలా రోహాటి నేడు విలేఖరుల సమావేశంలో తెలిపారు. 1973—74 లో మొత్తం 450 కోట్లమేరకు చిన్నమొత్తాల పొదుపు జరిగింది.

ఆంధ్రప్రదేశ్‌లో 15 కోట్ల రూపాయల మేరకు చిన్న మొత్తాల పొదుపు జరిగింది.

పెండ్లివారి ట్రక్కు ఢీ: 18 మంది మృతి

రాంచీ, మే 4 : పెళ్ళివారితో వెడుతున్న ఒక ట్రక్కు చెట్టును ఢీకొనడంతో 18 మంది మరణించారు. 60 మంది గాయపడ్డారు. వీరిలో అయిదుగురికి తీవ్రంగా గాయాలు తగిలాయి.

ఘటనకి 80 కి.మీ. మైళ్ల దూరంలో వున్న చామర్‌బేగ్ అనేచోట ఈ ప్రమాదం సంభవించింది.

పెండ్లి కుమారుడి ఇద్దరు నాలుగు తగిలాయి. పెండ్లికూతురు ఎక్కిగాయం కూడా తగలలేదు. ట్రక్కు డ్రయివరు కనిపించడం లేదు.

బస్సు బోల్తా: 28 మందికి గాయాలు

తంజావూరు, మే 4 : నాగపట్టణం నుంచి మద్రాసుకు వస్తున్న ఒక బస్సు బోల్తా కొట్టడంతో 28 మంది గాయపడ్డారు. వారిలో 12 మందిని స్థానిక ఆసుపత్రిలో చేర్చారు.

మద్రాసులో రైల్వే ఉద్యోగులు బలవంతంగా బయటకు రప్పింపు

మద్రాసు, మే 4 : పెరంబూరులోని గారేజివర్క్‌షాపులో పని చేసే రైల్వే కార్మికులు నేటి ఉదయం 11 గంటలకు పూరేగింపుగా బయలుదేరి రైల్వే కార్మిక నాయకుల అరెస్టుకు నిరసనగా నినాదాలు చేస్తూ దక్షిణ రైల్వే ప్రధాన కార్యాలయానికి వచ్చి బలవంతంగా ఉద్యోగులను బయటకు రప్పించడంతో అక్కడ గందరగోళ పరిస్థితి ఏర్పడింది.

నిన్నంతా పనులకు గైరు హాజరైన ఉద్యోగులు నేడు మామూలుగా పనులకు హాజరయ్యారు. వారు కార్యాలయానికి వచ్చిన కొద్ది సేపటికే పై సంఘటన జరిగింది.

కార్యాలయం నుండి బయటకురాని ఉద్యోగులను ఆందోళనకారులు బలవంతంగా బయటకు యీడ్చుకు వచ్చారు. ఈ లోగా ఎవరో అగ్నిప్రమాదం హెచ్చరిక గంటను మోగించేటప్పటికి అందరు బయటకు పరిగెత్తుకొచ్చారు.

రాష్ట్ర సాయుధ పోలీసు దళాన్ని హుటాహుటిగా రైల్వే ప్రధాన కార్యాలయానికి రప్పించారు. సి. ఆర్. పి. దళాన్ని బయట కాపలా వుంచారు.

నిన్న జరిగిన మెరుపు సమ్మె సందర్భంగా నిన్న 42 మంది కార్మికులను పోలీసులు అరెస్టు చేశారని పోలీసు కమిషనర్ తెలియ జేశారు.

నిన్న జరిగిన మెరుపు సమ్మె సందర్భంగా నిన్న 42 మంది కార్మికులను పోలీసులు అరెస్టు చేశారు.

రైలుపట్టాలపై కూర్చున్న అనేకమంది కార్మికులను పోలీసులు నేడు కూడా తొంగించారు. సెంట్రల్ స్టేషనుకు వచ్చే అనేక రైళ్ళకు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. సెంట్రల్ నుండి, ఎగ్మూరు నుండి బయలుదేరిన రైళ్ళకు పోలీసు కాపలాఏర్పాటు చేశారు.

నేటి ఉదయం సెంట్రల్ స్టేషన్ నుండి బృందావన్ ఎక్స్‌ప్రెస్, రెండు శివారు రైళ్ళు మటుకే బయలుదేరి వెళ్ళాయి.

పశ్చిమ రైల్వేలో సమ్మె

అహ్మదాబాద్, మే 4 : నేటికి మూడు రోజులుగా జరుగుతున్న బరోడా డివిజన్ రైలు కార్మికుల సమ్మెకు కొనసాగింపాలని పశ్చిమ రైల్వే ఉద్యోగుల సంఘం నేడు నిర్ణయించింది.

బోనస్‌లో రైల్వే ఉద్యోగుల కోర్కెలను ఆమోదించే విషయంలో జాప్యం చేసుకొనాలని యీ సంఘం ప్రధాని శ్రీమతిఇందిరా గాంధికి విజ్ఞప్తి చేసింది.

ఇంతవరకు గుజరాత్‌లో మొత్తం 15 మంది రైల్వే ఉద్యోగులను ఆంతరంగిక భద్రతా చట్టం కింద అరెస్టు చేశారు.

బొంబాయి నుండి ప్రయాణికులతో ప్రత్యేక రైలు ఒకటి గాంధిగామ్ నేడు చేరగలదని అధికారులు తెలియ జేశారు.

బొంబాయి శివారు రైళ్ళ బంద్

బొంబాయి, మే 4 నిన్న అర్ధరాత్రి 12 గంటలకు బొంబాయి బంద్ మొదలైనప్పటికీ నేటి మధ్యాహ్నంవరకు గూడా బొంబాయి శివారు రైళ్ళన్నీ ఎక్కడికక్కడ నిల్చిపోయాయి.

దీనికి అధికారికంగా కారణాలు తెలియరాలేదు. అయితే ఒకరైల్వే అధికారియనుకుంటే గత రెండు రోజులుగా శివారు రైళ్ళు నడపటం లేదని అన్నారు.

పశ్చిమ రైల్వేలో మిగిలిన ప్రాంతాలలో రైళ్ళు మామూలుగా నడుస్తున్నాయని అధికార ప్రతినిధి తెలిపారు.

బొంబాయి—సికిందరాబాద్ ఎక్స్‌ప్రెస్, కలకత్తా మెయిలు మొదలైన రైళ్ళు నేడు మామూలుగా నడుస్తాయని రైల్వే ప్రతినిధి తెలిపారు.

మద్రాసు నిల్లయంనిన కొచ్చిన్, మెయిలు, కేరళ ఎక్స్‌ప్రెస్‌లను రద్దుచేసినట్లు కొచ్చిన్ అధికారులు ప్రకటించారు. వారణాసి తెలుపలేదు.

వర్ణాంతర వివాహాలకు ప్రభుత్వ ప్రోత్సహం

హైదరాబాద్, మే 4 : వర్ణాంతర వివాహాలను ప్రోత్సహించడానికి నగరం గ్రామాలు యిచ్చే విషయం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పరిశీలిస్తున్నది. వర్ణాంతర వివాహం చేసుకున్న వారికి కలిగే సంతానానికి రాయితీలు ఇవ్వడానికి కూడా పరిశీలిస్తున్నారు.

వర్ణాంతర వివాహం చేసుకున్న వారిలో ఒకరు షెడ్యూల్డ్ కులాలకు చెందినవారయితే నగరం గ్రామాలు యిచ్చి రూపాయలకు మించదు. సాంఘిక సంక్షేమ మంత్రి శ్రీ భట్టం శ్రీరామమూర్తి ఈ విషయం చెప్పారు. దంపతుల సాలుసరి ఆదాయం రు. 3600 మించకపోతే మాత్రమే ఈ గ్రామాలు యిస్తారు.

వీరికి కలిగే సంతానానికి తలిదండ్రులలో ఎవరి కులం రాయితీలు ప్రయోజనకరంగా ఉంటే వాటిని ఏర్పరచేయ యోచిస్తున్నారు. పేరులనుండి శాస్త్రి, నాయుడు, రెడ్డి, చౌదరి మొదలయిన కులాల పేరులు సూచించే పేరులను మార్చుకోదలచినవారికి గజట్‌లో ఉచితంగా ప్రకటించ సంకల్పించారు.

అధికార రికార్డులనుండి "గాడు" లాంటివి తొలగించబడుతాయి. ప్రతిపాదనల నెలాఖరులో సమర్పించేముందుగా ప్రజలనుంచి సలహాలు స్వీకరించాలని కోరారు.

న్యూఢిల్లీ, మే 4 : 1974లో బర్మా—జపాన్, చేపల నౌకలు ఒక్కొక్కటి, రెండు పాక్‌నౌకలు భారత సముద్ర తీరాలలో పట్టుబడినట్లు రాజ్యసభలో ప్రకటన జరిగింది.

తీవ్రవాదుల కత్తిపోట్లకు కానిస్టేబిల్ మృతి: కలకత్తా నడివీధిలో పట్టపగలుదారుణం

కలకత్తా, మే 4 : కలకత్తానగరం మధ్య ప్రాంతంలో నేటి ఉదయం బాగా రద్దీగా వున్న రోడ్ క్రాసింగ్‌వద్ద కొందరు తీవ్రవాదులు అనేకసార్లు కత్తితో పొడిచిన ఫలితంగా కలకత్తా ట్రాఫిక్ పోలీసు కాన్‌స్టేబిల్ ఒకరు మృతిచెందటం, మరొక కాన్‌స్టేబిల్ తీవ్రంగా గాయపడడం జరిగింది.

దుండగులు, పోలీసువారినుంచి తెచ్చుకొన్న రివాల్వర్లని కూడా లాక్కొనిపోయారని చేరపరిశోధన శాఖ డిప్యూటీ కమిషనరు శ్రీ పి. గుప్తా, విలేఖరులకి తెలియచేశారు.

గాయపడిన కాన్‌స్టేబిల్‌ను, తీవ్ర పరిస్థితితో వుందంగా, ఆస్పత్రితో చేర్చారు.

బెంగుళూరులో ఆయుర్వేద విద్యార్థుల నిరశనదీక్ష

బెంగుళూరు, మే 4 : కర్ణాటక రాష్ట్రంలోని చేర్పరు ఆయుర్వేద కళాశాలకి చెందిన పల్గురు విద్యార్థులు ప్రారంభించిన నిరవధిక నిరాహారదీక్ష, నిన్నటికి మూడవ రోజుకు కొనసాగించబడింది.

తమ పాట్య ప్రణాళికలో అత్యవసర అవసరాలనే విషయం కూడా చేర్చాలనీ, హాస్టల్ సౌకర్యాలతోపాటు సమానంగా వాచ్చు స్టైపండు యివ్వాలనీ కోరుతూ వీరు యీ నిరవధిక నిరసన దీక్ష సాగించుతున్నారు.

చీరాలలో కంట్రోలు పంచదార కొరత

చీరాల, మే 4 : చీరాల పట్టణంలో సబ్సిడీ పంచదార కోటాయింక యివ్వలేదు. ప్రజలు యిబ్బంది పడుతున్నారు. మామూలు పద్ధతులోనైనా పంచదార సప్లయి చేయవలసిన ప్రజలు యిబ్బంది పడుతున్నారు. (స్వ.)

సత్తెనపల్లిలో మూడు కాఫీహోటళ్లు దగ్ధం

సత్తెనపల్లి, మే 4 : స్థానిక లక్ష్మీ టాకీసుకు ఎదురుగావున్న హోటళ్ళలో మంటలులేచి మూడు హోటళ్ళు, మూడు బీడీఅడ్డీలు, కిట్టెల ఆడితి పూర్తిగా దగ్ధమయాయి. సుమారు రెండు లక్షల రూపాయలు ఆస్తి నష్టమైనట్లు అంచనా.

—:o:—

పాలకొండలో హర్తాళ్

పాలకొండ, మే 4 : స్థానిక కళాశాల విద్యార్థుల యూనియన్, సి. పి. ఐ., ఎస్. జి. వోల సంఘం మొదలైన సంస్థల ఆధ్వర్యంలో ధరల పెరుగుదలకు నిరసనగా నిన్న ఇక్కడ సంపూర్ణ హర్తాళ్ జరిగింది. షాపులూ సంస్థలు, విద్యాలయాలు అన్ని మూసివేయబడినై

—:o:—

సమ్మె తగదని కర్ణాటక ముఖ్యమంత్రి విజ్ఞప్తి

బెంగుళూరు, మే 4 : రైల్వేసమ్మె తగదని, దానివల్ల క్లిష్ట స్థితిలో వున్న దేశ ఆర్థిక వ్యవస్థకు తీరనినష్టం సంభవించగలదని కర్ణాటక ముఖ్యమంత్రి శ్రీ అర్సు రైల్వే సిబ్బందికి నేడొక విజ్ఞప్తి ప్రకటన చేశారు.

1100 మంది రైల్వే కార్మిక నాయకుల అరెస్టు

న్యూఢిల్లీ, మే 4 : రైల్వే సమ్మె సందర్భంలో దేశవ్యాప్తంగా రైల్వే కార్మిక నాయకుల, తదితర కార్యకర్తల అరెస్టులు రెండవ రోజునకూడా జరిగాయి. ఇలా ఇంతవరకు అరెస్టు అయినవారి సంఖ్య 1100.

మొదటి రోజున జార్జి ఫెర్నాండజ్‌తో సహా అరెస్టుఅయినవారి సంఖ్య 700.

అంతరంగిక భద్రతా చట్టం, భారతరైల్వేల చట్టం సెనల్‌కోడ్‌లోని వివిధ సెక్షన్‌ల క్రింద ఈ అరెస్టులు జరుగుతున్నాయి.

వీరికితోడు సాంఘిక వ్యతిరేక శక్తులుగా పరిగణింపబడే వెక్కుమందిని కూడా అన్ని చోట్ల అరెస్టు చేశారు.

రాష్ట్రాలవారీగా రైల్వే కార్మిక నాయకుల అరెస్టుల వివరాలు ఇవి :—

పంజాబ్—హర్యానా 263. రాజస్థాన్ 183, మధ్యప్రదేశ్ 158, గుజరాత్ 137, పశ్చిమ బెంగాల్ 100, ఆంధ్రప్రదేశ్ 112, మహారాష్ట్ర 53, యు. పి. 46, ఒరిస్సా 43, తమిళనాడు 42, ఢిల్లీ 19, కేరళ 14, కర్ణాటక 9, అస్సాం 13.

ఇంఫాల్, మే 4 : మూడు రాష్ట్ర రామ పక్షాల పిలుపుపై నిన్నను ఇక్కడ పూర్తి బంద్ జరిగింది.

రాష్ట్రంలో 112మంది రైల్వే కార్మిక నాయకుల అరెస్టు

హైదరాబాదు, మే 4: రైల్వేసమ్మెకు సంబంధించి వారి నాయకులు రాష్ట్రంలో ఈ ఉదయం వరకు 112 మంది అరెస్టు అయినారు.

మద్రాసు రైల్వే డివిజన్‌లో మామూలు స్థితి

మద్రాసు, మే 4 : దక్షిణ రైల్వేలోని మద్రాసు డివిజన్ రైల్వే కార్మిక నాయకుల అరెస్టుకు నిరసనగా మెరుపు సమ్మె చేసిన రైల్వే సిబ్బంది తిరిగి నేడు మామూలుగా పనులకు వచ్చారు. మామూలుగా రైళ్ల నడక సాగుతున్నది. బుక్కింగ్‌లు కూడా తిరుగుతున్నాయి.

రైలుబండ్లు రద్దు: రైతుల యిబ్బందులు

విజయవాడ, మే 4 : పెక్కు రైలు బండ్లు రద్దు కావడంతో ఆంధ్రప్రదేశ్‌లోని రైతులు యిబ్బందులకు గురవుతున్నారు. బెల్లం, మిర్చి, మామిడికాయలు నిలువ ఉండిపోతున్నాయి.

సమ్మె సాగితే రైల్వేలకు కూడా చెప్పుకోతగినంత నష్టం వస్తుంది.

ఒక్క విజయవాడ డివిజనులోనే పూర్తి సమ్మెకర్ల లోజుకు ఆరుస్టర లక్షల రూపాయల నష్టం వస్తుంది. ప్రయాణికులనష్టం రు. 2.6 లక్షలు, సరకుల రవాణా ద్వారా రు. 3.17 లక్షలు, ఇతర ఆదాయం రు. 75 వేలు మామూలుగా రాయింది.

ఎం. పి. అరెస్టు: విడుదల

న్యూఢిల్లీ, మే 4 : శ్రీ గదాధర్ షా, సి. పి. ఎం. లోక్‌సభ సభ్యుణ్ణి బీర్‌భమ్‌పుర్‌లో మూడవ రోజు తెల్లవారు జామున పోలీసు సేషన్‌కుతీసుకు వెళ్లి "గుర్తించినమీదట" వదిలివేశారు. ఒకచోట కొంతమందిని అరెస్టు చేశారని, వారిలో శ్రీ శర్మ వున్నారని పోలీసులు సభవారికి టెలిగ్రాం పంపారు.

—:o:—

లిస్బన్, మే 4 : పోర్చుగీస్ ప్రభుత్వోద్యోగులు ఇక్కడ సమావేశమై తాము మూడు సంఘాలుగా విర్పడడానికి సమ్మె చేయడానికి హక్కులు పొందడానికి తీర్మానించుకున్నారు.

దెబ్బలవల్ల లారీ డ్రయివరు మృతి

విజయవాడ, మే 4 : విజయవాడలో శుక్రవారం జరిగిన బంద్ సందర్భంగా ముందు జాగ్రత్త చర్యగా సంఘవిద్రోహ శక్తులను 45 మందిని నిర్బంధించారు.

గుంటూరు నుండి విజయవాడ వస్తున్న లారీని తాడేపల్లిపద్ద కార్యకర్తలు ఆపారు. డ్రయివరు తిరస్కరించినందున కొట్టగా అసుపత్రికి తీసుకు వెడుతుంటే మరణించాడని పోలీసులు చెప్పారు.

ఉష్ణోగ్రత

విజయవాడ, మే : 4: విజయవాడలో నేటి అత్యధిక ఉష్ణోగ్రత 104 డిగ్రీలు. (ఫారన్‌హీట్).

గుంటూరులో 110 డిగ్రీలు.

ఆటోరిక్షా డ్రయివరు సమయస్ఫూర్తి

బెంగుళూరు, మే 4 : హర్యానారంలో సంబంధంగలబట్టు పేర్కొనబడే యువకుని ఆటోరిక్షా డ్రయివరు సరాసరి పోలీసు స్టేషనుకు తీసుకువచ్చి అప్పగించాడు. పోలీసు కమిషనర్ శ్రీ ఎం. ఎల్. చంద్రశేఖర్ ఈ విషయం చెప్పారు.

ఆ యువకుడు పెరిపోను అపరేటరు. చేసి పెరిపోను అపరేటరు తండ్రిని హత్య చేసినట్టు చెప్పుకుంటున్నాడు. అయ అపరేటరు యువకుడు వివాహమాడ దలచాడు. అయితే ఆమె తండ్రి అంగీకరించలేదు.

ఆమె తండ్రిని అతడు దాడిచేయగా యిద్దరు పిల్లలు (కలుగుచేశారు. అతడు ఒక ఆటో రిక్షాపట్టి తప్పుకున్నాడు. అయితే ఆటోరిక్షా డ్రయివరు అతడి సరాసరి పోలీసు స్టేషనుకు తీసుకువచ్చి అప్పగించాడు.

ఒరిస్సాలో రహదారి పనివారి సమ్మె విరమణ

భువనేశ్వర్, మే 4 : ఒరిస్సా ప్రభుత్వ రహదారి సత్వరుకు చెందిన 5200 మంది ఉద్యోగులు పని నిలుపుదల ఉద్యమాన్ని విరమించారు. మూడురోజులు పని నిలుపుదల ఉద్యమం సాగింది. ముఖ్యమంత్రి శ్రీమతి నందిని శతపతితో ఒరిస్సా ర

గంటల పంచాంగం

శ్రీ ఆనందనామ సం. వైశాఖ శు. చతుర్దశి:
1974 వ సం. మే 5 ఆదివారం
ఆది: శుద్ధ చతుర్దశి: వ. 7.24, నిర్జ వ. 10.31 వర్జ్యం: రా. 4.11 మొదలు 5.48 వరకు.

1974 వ సం. మే 6 సోమవారం
పౌర్ణమి: శు. పూర్ణిమ: వ. 2.25, స్వాతి వ. 10.48 వర్జ్యం: సా. 4.36 మొదలు 6.15 వరకు.

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 — 1972)

ఆంధ్రపత్రిక

అదులేయిన యొనరించిన
పలకల యప్పియము తన మనంబునకగు దా
వొరులకు వవి పేయకునికి
విభాయనము పరమ ధర్మవధమలు కెల్లన్
(మహాభారతము)

శ్రీ ఆనందనామ సం. వైశాఖ శు. చతుర్దశి:
ఆదివారం

రైల్వే సమ్మె సమస్య

—:o:—

ప్రస్తుతం తెలుస్తున్న సమాచారాన్నిబట్టి రైల్వేసమ్మె ఉధృతం అవుతున్నట్లు గ్రహించవచ్చు. ప్రభుత్వం కూడా పట్టుదలతోనే వ్యవహరిస్తున్నట్లు తోస్తుంది. రైల్వే శాఖ మంత్రి సమ్మెనోటీసు ఉపసంహరణ అవసరం అంటున్నారు. ఇటువంటి వైఖరి అవలంబించటం అధికారంలో ఉన్నవారికి కొంతవరకు అలవాటయిపోయిందనటానికి అవకాశం ఉంది. సమ్మె బెదిరింపు ఫలితంగా కాక తమకి తోచటంవలన రైల్వే సిబ్బంది కోరికలని వీలయినంతవరకు తీర్చటానికి ఒకసారి సిద్ధంగా ఉన్నట్లు కనిపించటానికి అధికారులు ఇష్టపడుతూ ఉండవచ్చు. బోనస్ సిద్ధాంతాన్ని ప్రభుత్వ రంగానికి వర్తింపచెయ్యకపోవటం, కూడదనటం అన్న వాదం ఇంకా జరుగుతున్నట్లే కనిపిస్తుంది. నష్టంవచ్చినా కనీసం ఒకనెల బోనస్ ఇచ్చితీరాలన్నప్పుడు రైల్వే సిబ్బంది విషయంలో మాత్రం దుర్భరమయిన ఖర్చుని గురించి మాట్లాడటం అంత సహేతుకంగా ఉండదు. ఎటువంటి సంస్థ నడవటం ఆగిపోయినా ఎందరో కొందరికి ఇబ్బందులు కొన్ని కలుగకతప్పవు. ఇతర వర్గాలలో లేనిబాధ్యతలు ప్రభుత్వం నిర్వహణకింద ఉన్న కొన్ని సంస్థలలో పని చేసేవారికి మాత్రం ఉంటాయన్న వాదాన్ని ఆ పని చేసేవారు కూడా స్వీకరించాలి. ఈ విషయంలో ఒప్పందం లేనప్పుడు ఘర్షణ తప్పదు. రైల్వేలవంటి పెద్ద సంస్థలలో ఉద్యోగులలో అధిక సంఖ్యాకుల సహకారం లేకుండా యుద్ధవిధిగా పనులు జరుగవు. రవాణా కుంటుపడితే వర్తకులకు ఇబ్బంది పడటమేకాక ముడిసరుకు లేక పరిశ్రమలు దెబ్బతింటాయి. దీనిని గురించి ప్రత్యేకంగా హెచ్చరింపులు చెయ్యనవసరం లేకుండానే ఈ ఇబ్బందులన్నీ బయటపడిపోతాయి. రైల్వే ఉద్యోగుల సంఖ్య సుమారు పదిహేను లక్షలు ఉంటుందని ఒక అంచనా. వీరి సమ్మెవలన కొన్నికోట్ల మంది ఎన్నో బాధలకి గురికావచ్చు. కొందరు రాజకీయవాదుల నిర్ణయాలు కూడా కోట్ల మంది మీద వాటి ప్రభావాలని చూపిస్తూ ఉంటాయి. ఇబ్బందులు వచ్చినప్పుడు వోర్పుతో వాటిని సహించటంతప్ప ఇతర ప్రజలు ఏమీ చెయ్యలేరు. రైల్వే సమస్య అతిశీఘ్రంగా పరిష్కారం అవుతుందని ఆశించనివారు ఉండరు.

ఆంధ్రప్రదేశ్ లో లింకు రైలు మార్గాల అవసరం

ఆంధ్రులు ఎంతోకాలం నుంచీ ఎదురు చూస్తున్న నడికూడి—బీదీనగర్ రైలు మార్గానికి ప్రధానమంత్రి గతనెల 7 వ తేదీన నిర్మాణ కార్యక్రమానికి ప్రారంభోత్సవం చేశారు. అయిదేళ్ల నుంచి నానుతూవున్న యీ వ్యవహారానికి ఇప్పుడు కార్యరూపం రాబోతూవుండడం సంతోషించదగ్గ విషయం. ఒకప్పుడు యీ రైలుమార్గాన్ని విరమించారా అని సందేహం వచ్చింది. ఇప్పుడైనా యిది పూర్తి అయేవరకూ అప్రమత్తంగానే వుండాలి. ప్రధానమంత్రి ఎప్పుడో పునాదివేసిన విశాఖ ఉక్కు కర్మాగారం ఏ స్థితిలో ఉన్నదీ తెలియనిదికాదు.

దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఆంధ్రలో నిర్మాణమవుతున్న తొలి రైలు మార్గం యిది. అల్పసంతోషులైన ఆంధ్రులు ఏదో గొప్ప విషయం సాధించామనుకుని, అన్ని విషయాల్లోలాగా, మర్లీ ప్రమత్తులయే అవకాశం వుంది. నిజానికి దేశంలో మిగతా రాష్ట్రాలలో రైలు మార్గాల విషయంలో జరిగిన అభివృద్ధి చాలా ఎక్కువ. అవన్నీ అర్థికంగా లాభదాయకమైనవి అనలేము. రాజకీయాల పల్లనైతేనేమీ, ఎన్నికల సందర్భంలోనైతేనేమీ కొన్ని రాష్ట్రాలలో ఎక్కువ రైలు మార్గాలు మంజూరు చేయడమైంది. వీటి కన్నింటికి అయ్యే ఖర్చుతో పోలిస్తే, నడికూడి—బీదీనగర్ మార్గానికి, గుంటూరు—మాచర్ల రైలుమార్గం మూర్పుకు అయే ఖర్చు (20కోట్లు) చాలా తక్కువ. ఉత్తరప్రదేశ్‌లో తలపెట్టిన రైలు మార్గాలకు (ప్రధానమంత్రి శంకుస్థాపన చేసినవి) తక్కువలో తక్కువ 40 కోట్లు అవుతుంది. నిన్నమొన్న లేడీ యోలో వచ్చిన వార్తను బట్టి, ఈ శాన్య రైల్వేలో అయిదు కొత్తమార్గాలకు సర్వే జరుపబడుతున్నారు. పశ్చిమ రైల్వేలో 43 కోట్లు ఖర్చుతో ఏ భా—నిరాంగం మార్గమును బ్రాడ్‌గేజి చేస్తున్నారు. తూర్పు రైల్వేలో బారాబంకీ — సమస్తిపూర్ మార్గాన్ని 47 కోట్లు ఖర్చుతో బ్రాడ్‌గేజికు మారుస్తున్నారు. ఇకాక, దక్షిణ రైల్వేలో (తిరువేంద్రం—క్విలాన్— ఎర్నాకుళం బ్రాడ్‌గేజికు మార్పు (14కోట్లు) బెంగుళూరు—గుంతకల్లు, బెంగుళూరు—మైసూరు మార్గాలు బ్రాడ్ గేజికు మార్పు ఇవన్నీ జరుగుతున్నాయి. మహారాష్ట్రలో దుర్భిక్ష నివారణ పథకింద రైలు మార్గాలు మంజూరు అయ్యాయి. పూనా—హుబ్లీ బ్రాడ్‌గేజి అవుతున్నది.

ఆంధ్రప్రభుత్వం సూచించిన నాలుగు మార్గాలకు ఒక్కటి మాత్రమే మంజూరులయింది. కొవ్వూరు—భద్రాచలం—దంతేవారా మార్గం కూడా మంజూరు అయేటట్లు చూడాలి. ఇది జరిగితే, దంతేవారా—దర్లిరాజాజారా మార్గం (ఇది రాయితోండి)తో కలిస్తే, కొవ్వూరు నుంచి రాయపూరుకు దగ్గర మార్గం ఏర్పడుతుంది. హైదరాబాద్ విశాఖపట్టణానికి దగ్గరవుతుంది. ఏజెన్సీ ప్రాంతం అభివృద్ధి చెందుతుంది. ఇప్పుడున్న ప్రధాన రైలుమార్గాలను కలుపుతూ లింకు మార్గాలు వేస్తేనేకాని, కావలసిన నిర్మాణం ఏర్పడదు. గుంతకల్—గుంటూరు మార్గాన్ని బ్రాడ్‌గేజి చేసేంతవరకు, కాకినాడ, బందరు, నర్సాపురం రేవులు అభివృద్ధి చెందవు. పశ్చిమ కోస్తానుండి తూర్పు కోస్తాకు ఒకే గేజి మార్గం ఏర్పడితేనేకాని, ప్రయాణ సౌకర్యం, సామానుల రవాణా సౌలభ్యం ఏర్పడవు. అగ్రిగుండాల ప్రాజెక్టు కారణంగానైనా, యీ మార్గాన్ని మార్చాలి. అట్లాగే రేపల్లె — మచిలీపట్టణం—నర్సాపురం కొత్త మార్గం వేయాలి.

సోలాపూర్ డివిజనును మధ్యరైల్వేలో కలిపే సూచన వుంది. ఇటు గుంతకల్ డివిజన్‌ను ద. మ. రైల్వేలో కలిపాలని పట్టుబట్టాలి. ద.మ. రైల్వే ఏర్పాటయినప్పటినుంచీ, విజయవాడ— సికింద్రాబాద్ డివిజన్లలో జరిగినది అతి స్వల్పం. ఆ రైల్వే పరిస్థితిని క్షుణ్ణంగా పరిశీలిస్తే, మంచిది. దానివల్ల యింతవరకూ ఆంధ్రులకు జరిగిన లాభం చాలా తక్కువ. దేశం మొత్తంలో ఆర్థిక రెవిన్యూ సంపాదించి పెడుతున్న విజయవాడ డివిజనులో ఏమీ కొత్త మార్గం పడలేదు !

కొత్త మార్గాలు వేయడంలో, కొత్తే రైళ్లు వేయడంలో మన రాష్ట్రప్రభుత్వం, శాసనసభ్యులు, పార్లమెంటుసభ్యులు పత్రికలు తెచ్చి, కార్యసాధకులవుతారని ఆశిద్దాము.

కొ. సీతారామమూర్తి
(నాగపూరు)

పలేనని కోరుచున్నాను.

ప్రతి ఇంటికీ పాలను సప్లయి చేసే విధానము కూడా అతి త్వరలో రూపొందించవలసినదిగా విజ్ఞప్తి కోరుచున్నాను.

మాలే శ్రీహర్ష, పడమరవీధి, ఏలూరు.

నివేదిక పలులు నన్య చాలదు

అర్యా, 29.4.74 పత్రికలో లేఖల శీర్షికలో వి. లక్ష్మణరెడ్డిగారు 'నివేదికలో లవకరవకలా ?' అ టూ 15.4.74 పత్రికలో పులిచెర్ల సాంబశివరావుగారు వ్రాసిన లేఖను గర్హిస్తూ, వ్రాశారు. 'ప్రజుద్యుల నివేదిక' అన్నారట పులిచెర్లగారు. అందులో తప్పేంటేదే !

'తెలుగు లాంగ్వేజి కమిటి'' సమర్పించిన నివేదికను కేవలము 500 ప్రతులు మాత్రమే ప్రచురించి ప్రతి కళాశాలకు పంపారు. ఈ విషయాన్ని శ్రీ పులిచెర్ల వ్రాశారు. ఇది అర్థహీనమనీ, అసమంజసమనీ లక్ష్మణరెడ్డిగారు పేర్కొన్నారు. మరి 500 ప్రతులు ప్రచురించి కళాశాలలకు పంపితే సరిపోతుందా ?

ఇంకేందుకు, నివేదికని మరిన్ని ప్రతులు అచ్చువేసి ప్రతి గ్రంథాలయంలోనూ కళాశాల గ్రంథాలయంలోనూ పెట్టి చదవాలనుకున్న ప్రతివారూ చదివేలా ఎందుకు చేయగూడదు ?

నాగండ్ల శివన్నారాయణ, 6.11.6, (ఇం. నెం.), 11వ లైను, అరండల్‌పేట గుంటూరు.

ఎయిర్ కండిషనింగ్ లేకపోయినా

అర్యా, ఎయిర్‌కండిషనింగ్ పేర కొన్ని సినిమాహాలులో టిక్కెట్లు వెలలు ఎక్కువగా ఉంటాయి.

పవర్ కట్ వస్తే యిటువంటివాటిలో ఎయిర్‌కండిషనింగ్ పనిచెయ్యదు.

అయినప్పటికీ, టిక్కెట్ల వెలలు తగ్గవు. ఇది దారుణం. ఎయిర్‌కండిషనింగ్ ఉన్నప్పుడే హాలులోపలికి 'తాజాగాలి' రాదు. అటి దేనప్పుడు లోపలి గాలి ఎంత అనారోగ్యకరంగా ఉంటుందో చేరే చెప్పనవసరంలేదు.

ఇటువంటి శీర్షదులవలన అధికారులు తగిన దర్యలు తీసుకోవలసిన నా నమ్మకం— కాని, తమ ఆరోగ్యాన్ని కాపాడుకొనదలచినవారు జాగ్రత్తపడటం మంచిది.

ఎం.ఎస్. రాజారావు, వెంకటేశ్వరస్వామి ఆలయంవీధి, అబ్బీపేట, విజయవాడ.10.

వాయిదావేయాలి

అర్యా, ఆంధ్రప్రదేశ్ టెక్నికల్ బోర్డువారు మే 20వ తేదీ నుంచి పైపు పరీక్షలను ప్రారంభించుటకు నిశ్చయించి ఉన్నారు. అదే తేదీ నుంచి ఆంధ్ర యూనివర్శిటీవారు ఫైనలియర్ డిగ్రీ పరీక్షలను ప్రారంభించుచున్నారు. ఈ రెండు పరీక్షలకు ఒకేసారి హాజరవుట సాధ్యముకాదు. కావున నాలోటి విద్యార్థులకు కలిగిన ఈ అసౌకర్యమును గమనించి ప్రభుత్వంవారు పైపు పరీక్షలను వాయిదా వేస్తారని ఆశిస్తున్నాను.

పాలేటి వెంకటసుబ్బయ్య, బి. రాప్, తృతీయ, ఎ.ఆర్.ఎస్. అండ్ వై.ఆర్.ఎస్. కళాశాల, వీరాల, ప్ర. జి.

పాలనష్టము

అర్యా, విజయవాడ మిల్క్ పిడర్ ఫ్యాక్టరీ వారి ద్వారా సుమారు 14 పట్టణములకు ఉదయం సాయంకాలం ప్రతి రోజు నేటి వరకు పాల సప్లయి జరుగుతున్నది. కాని దేనవి కాలమువలన పాలసేకరణ తృప్తిగ జరుగకపోవుట చేత సాయంకాలము వేళ, పై పట్టణములకు పాలనిస్తలయి అవుచేయబడినది. అంతే కాకుండా పుదయం పూట యిచ్చు పాల కార్డుల సంఖ్య తగ్గించబడినవి. ఇందువలన అనేక కుటుంబములవారు పాలు లేక చాల యిబ్బందిపడుచున్నారు. ఏలూరులో ప్రతి రోజు ఖర్చగు 3,000 లీటర్ల పాలలో సగముకైగా భోజన హోటల్స్ కాఫీ హోటల్సుకు సప్లయి చేయబడుచున్నవి. కుటుంబములకు సరి అయిన పాల సప్లయి లేకుండా చేయుచు వ్యాపార సంస్థలకు సప్లయి చేయుట అన్యాయము కదా ! కావున వ్యాపారసంస్థలకు పాల సప్లయి మానివేసి, కుటుంబములకు ఇచ్చు పాలు సప్లయి కార్డులను అధికము చేయుట కొరకు సంబంధించిన అధికారులకు విజ్ఞప్తి చేయుచున్నాను.

ఇతి ఇంటికి పాలను సప్లయి చేసే విధానము కూడా అతి త్వరలో రూపొందించవలసినదిగా విజ్ఞప్తి కోరుచున్నాను.

మాలే శ్రీహర్ష, పడమరవీధి, ఏలూరు.

తాళములు

ఆంధ్రప్రదేశ్ లో లింకు రైలు మార్గాల అవసరం

రైల్వేసమ్మె: సి.పి.ఐ. వైఖరి?

న్యూఢిల్లీ, మే 4 : శ్రీ జార్జ్ ఫెర్నాండెజు, తదితరులను ప్రభుత్వం విడుదల చేసి, రైల్వే సిబ్బంది కోరికలపై చర్చలు జరుగుతున్నకాలంలో విధ్వంసకాండ జరుగదని హామీ ఇవ్వడానికి భారత కమ్యూనిస్టు పార్టీ సిద్ధంగా ఉన్నదా ?

శ్రీయుతులు చంద్రశేఖర్, ఎ. బి. కుర్కర్ణి (ఇద్దరు కాంగ్రెసు సభ్యులే) విన్న రాజ్యసభలో ఈ ప్రశ్నవేస్తూ, కార్మిక నాయకులందరూ ఎలా ప్రవర్తిస్తారో ఖచ్చితంగా తెలియనప్పుడు రైల్వే సిబ్బంది నాయకులను ప్రభుత్వం అరెస్టు చేయడాన్ని తాము గర్హించజాలమని వారు అన్నారు.

సి. పి. ఐ. తరపున శ్రీ ఎస్. బి. సర్దేశాయ్ సమాధానమిచ్చుతూ, స్వాతంత్ర్యోద్యమకాలంలో దమనకాండ జరుగదని మహాత్మాగాంధీస్వేచ్ఛ తెలిపారు. ఇప్పుడు ఇష్టలేకపోయారని అన్నారు. విధ్వంసకాండ జరుగకుండా చూచేందుకు తమ పార్టీ తనశక్తులా ప్రయత్నించగలదని మాత్రమే తాను చెప్పగలనన్నారు.

వాజ్‌పాయ్ హితవు

సర్దుబాటు దోరణి అవలంబించి, మే 8వ తేదీన ప్రారంభంకానున్న రైల్వే సమ్మెను నివారించవలసిందని పార్లమెంటులో జన సంఘం నాయకుడు శ్రీ ఎ. బి. వాజపాయ్, ప్రభుత్వాన్ని, రైల్వే సిబ్బంది నాయకులను విజ్ఞప్తి చేశారు.

ఒకవంక చంతనాలు కొనసాగుతుండగా రైల్వే సిబ్బంది నాయకులను అరెస్టుచేస్తూ ప్రభుత్వం తీసుకున్న చర్యను విమర్శిస్తూ దీనివల్ల ప్రభుత్వం ఉద్దేశ్యాన్ని గూర్చి అనుమానాలు ఏర్పడ్డాయని శ్రీ వాజపాయ్ అన్నారు.

ధరల పెరుగుదలకు నిత్యావసర వస్తువుల కొరతకు, పరిపాలనలో అవినీతికి వ్యతిరేకంగా జనసమ్మేళనం దేశవ్యాప్తంగా పాటించబడుతున్న నిరసన కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు రాష్ట్రీయ పక్షాలన్నీ ఏకమైన సందర్భంలో ఈ సమ్మె జరగడం ప్రస్తావనార్హమని ఆయన అన్నారు.

నంబూద్రిపాద్ హెచ్చరిక

కోజికోడ్, మే 4: రైల్వే ఉద్యోగులపై ప్రభుత్వం ప్రారంభించిన దాడి, అన్నివర్గాల కార్మికులకు ఒక పదవు అని మార్క్సిస్టు నాయకుడు శ్రీ ఇ. ఎం. ఎస్. నంబూద్రిపాద్ నిన్న ఇక్కడ అన్నారు.

రైల్వేలు సహా అన్ని పరిశ్రమలలోనూ వివాదాలను పరిష్కరించవలసిందిగాను, నిత్యావసర సరుకుల ధరలు తగ్గించేందుకు చర్యలు తీసుకోవలసిందిగాను ప్రభుత్వాన్ని బలవంతం చేసేందుకు మరికొన్ని ఆందోళనలు అవసరమవుతాయని ఆయన హెచ్చరిక చేశారు.

—:o:—

పాక్ - బంగ్లాదేశ్ మధ్య వాణిజ్యం

రావల్పిండి, మే 4 : పాకిస్తాన్—బంగాదేశ్‌ల మధ్య వాణిజ్యం జరుగుతున్నట్టు పాకిస్తానీ పత్రికలు ప్రకటించాయి. దవ్యత్వ వాణిజ్య సంబంధాలు ఏర్పడకపూర్వమే వర్తకవాణిజ్యాలు కొనసాగింపునకు కృషి జరుగుతున్నట్టు ఆ వార్తలు వివరిస్తున్నవి.

తిరుపతిలో స్టూడెంట్స్ హోం

తిరుపతి, మే 4: శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం ఆవరణలో ''స్టూడెంట్స్ హోం'' విద్యామంత్రి శ్రీ ఎం. వి. కృష్ణారావు ప్రారంభోత్సవం చేశారు. సేవాభావంతో పని చేయాలన్నారు. జపాన్ దేశం ఎలా ముందంజ వేసింది వివరించారు.

స్వాతంత్ర్యం వచ్చిన తరువాత హక్కుల కోసం, మంచి వేతనాల కోసం పోరాడడం నేర్చుకున్నామే గాని బాధ్యతలు, విధి నిర్వహణ విస్మరిస్తున్నామన్నారు. రోజుకు నాలుగు గంటలకు మించి పని చేయడం లేదన్నారు. ఉద్యోగాలు చేసేవారి మనఃప్రవృత్తిలో మార్పు రావాలన్నారు. (స్వ.వి

దొంగనోట్లు ముఠా అరెస్టు

విజయనగరం, మే 4 : దొంగనోట్లు కలిగివున్న ముగ్గురు వ్యక్తులను పోలీసులు ఇటీవల ఇక్కడి అరెస్టు చేశారు. వీరివద్ద 100 రూపాయలు, 10 రూపాయల దొంగ నోట్లు దొరికాయి. వీరు విజయనగరానికి, పెందుర్తికి చెందినవారని పోలీసు ఇన్‌స్పెక్టరు శ్రీ వై. నాగభూషణం పత్రికల వారితో చెప్పారు. దర్యాప్తు జరుగుతున్నది. స్వ.వి.

73-74బడ్జెట్ లోటు తగ్గుదల

న్యూఢిల్లీ, మే 4: 1973—74 లో ద్రవ్య విధానంలో వాస్తవంగా జరిగిన లోటు, ఆ సంవత్సరపు సవరించిన అంచనాల కంటే చాలా తక్కువ, అని లోక్‌సభలో నేడు, ఆర్థిక మంత్రి శ్రీ వై. బి. చవాన్, సంతృప్తికరంగా చెప్పారు.

ఫైనాన్స్ బిల్లు పై సాధారణ చర్చకి ఆయన సమాధానం ఇస్తూ, ద్రవ్యవిధానపు లోటు మొత్తం, రు. 320 కోట్లు అనీ, అంటే 33—74 లో సవరించిన అంచనాలు రు. 650 కోట్లు అనీ శ్రీ చవాన్ వివరించారు.

ఇది నిజంగా చెప్పదగిన మెరుగుదల అని శ్రీ చవాన్ అన్నారు. ఒకప్పుడు పరిస్థితి ఎంత గడ్డుగా వుందో స్మరణలోకి తెచ్చుకుంటే అది బోధ పడుతుంది అన్నారు.

ప్రభుత్వం తన ఆర్థిక విధానాలని పూర్తిగా మార్పు చేస్తున్నదనే ప్రతిపక్షం ఆరోపణని ఆయన త్రోసిపుచ్చారు.

ఆదాయం పన్ను రేట్లు తగ్గింపు గుత్తస్వామ్య సంస్థలకి లొంగుబాటు కాదనీ, ''పన్నుల ఎగవేత'' అనే జాడ్యం ఎదుర్కోనేందుకు చర్య మాత్రమే అనీ శ్రీ చవాన్ స్పష్టీకరించారు.

ఫైనాన్స్ బిల్లు అమోదం

1974—75 సంవత్సరానికి కేంద్ర ప్రభుత్వం చేసిన పన్నుల ప్రతిపాదనలను చట్ట సమ్మతం చేసే ఫైనాన్స్ బిల్లుని, లోక్ సభ నేడు ఆమోదించింది.

పుట్టింటి గౌరవం

"పుట్టింటి గౌరవం"

ఒక్కటుంటే చిత్రాన్ని ఒక మిత్రబృందం చిత్రాన్ని, మరొక వెల్లటూరమ్మాయి చిత్రాన్ని నిర్మించిన వ్యక్తి ప్రారంభించిన నాలగవచిత్రము అయి. ఇది పూర్తి కుటుంబగాథా చిత్రము అని అనుకుంటే తెలియదు వేస్తున్నది. ఆడదిపోట్లుతో అంచితనంతో యిటు పుట్టినింటికీ, అటు అత్తినింటికీ పేరు, ప్రతిష్ఠలు తెచ్చినవైనమే మా చిత్రములోని ప్రధానాంశము అని నిర్మాతకుడు చెప్పారు.

ఇందులో కృష్ణంరాజు, గీత, ప్రసాద్, సత్యనారాయణ, పద్మనాభం, అల్లరామలింగయ్య, సాక్షి రంగారావు, గోకిన, శుభ, కార్యకాతం, సునందిని నిర్మల యిటు పుట్టినింటికీ అటు అత్తినింటికీ ప్రాధాన్యాన్ని నిర్వహించారు.

మేమదుపరించిన మూడు చిత్రాలను నిర్మించిన వ్యక్తి పేరు ఎస్. వి. సుబ్బరాజు అని, తమకు సంస్థకి పరిస్థితి రాజీగా పుట్టదని, అన్ని చిత్రాలకు ఈశ్వరనామదేయము గొప్పదని పాలకులకు తెలియాలిగా. పుట్టింటి గౌరవం కాగానే కృష్ణ, జమునలతో ఒక చిత్రం ఆరంభం అవుతుందట.

వార్తాపత్రికల బాధ్యత : రాష్ట్రపతి హితవు

న్యూఢిల్లీ, మే 4 దవుర స్యకాండనిరర్థకమైనదనీ, దానివల్ల దేశఅదర్శాలకు విలువలకు ముప్పు ఏర్పడుతుందనీ రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి నేడు హెచ్చరిక చేస్తూ, విచ్ఛిన్నకరమైన అరాచక దోరణులను ప్రోత్సహించని ప్రజాభిప్రాయం సృష్టించవలసిందిగా వార్తాపత్రికలకు, ఇతర వార్తాప్రసారసాధనాలకు విజ్ఞప్తి చేశారు.

వార్తాపత్రికలు వార్తలను అందజేసే తటస్థమైన సాధనాలనా మాత్రమే వ్యవహరించే వీలులేదనీ సమాజం సమస్యలు, ఆశలు, ఆందోళనలతో వాటికి నిర్మాణాత్మకమైన సంబంధం ఉండాలనీ రాష్ట్రపతి అన్నారు. సమాజంలో శాంతిని పరిరక్షించే బాధ్యతను కేవలంవాంతి, భద్రతల రక్షణయత్రాంగానికి విడిచిపెట్టరాదని కూడా ఆయన పేర్కొన్నారు.

ప్రతిభావంతమైన సేవ చేసిన ఐదుగురు వ్యక్తులకు జర్నలిస్టులకు అవార్డులు అందజేస్తూ, రాష్ట్రపతి ఈ వ్యాఖ్యానాలన్నారు. దేశం మునుపెన్నడూ ఎరుగని ఆర్థిక,సాంఘిక పరిణామాలను గత కొన్ని మాసాలుగా ఎదుర్కొంటున్నదనీ, నిత్యావసర సరుకులకొరత ధరల పెరుగుదల, పరిపాలనలో అవినీతి ఆందోళనలు దేశప్రగతిని తారుమారు చేస్తున్నాయనీ ఆయన అన్నారు.

—:o:—

నాయకులను విడుదలచేసి నం పదింపులు జరపాలి

తెనాలి, మే 4 : అరెస్టు చేసిన రైల్వే సంఘం నాయకులందరిని విడుదల చేయాలని అఖిలభారత వ్యవసాయ కూలీల సంఘం (భారతీయ కేత్‌మజ్దూర్ సభా) కోరింది. పరిష్కారం కోసం సంప్రతింపులు జరుపాలన్న రైల్వే సిబ్బంది కోర్కెలను పంజ్దూర్ సంఘం బలపరచింది.

మూడు వేల మంది వ్యవసాయ కూలీలు సమావేశాలకు హాజరవుతున్నారు. వివిధ ప్రాంతాలనుంచి వచ్చారు.

—:o:—

వెండి, బంగారం ధరలు:

మే 4:

బొంబాయి మార్కెట్

వెండి రెడి	రు. 280—00
బంగారం	రు. 548—00

కలకత్తా మార్కెట్

వెండి రెడి	రు. 1230—00

బియ్యం సరఫరాలకు ప్రతిగా ఆంధ్రకు ఎరువులు: రాష్ట్ర జనసంఘం కార్యవర్గం సూచన

హైదరాబాద్, మే 4 : ఇతర రాష్ట్రాలకు ఆంధ్రప్రదేశ్ సరఫరా చేసే బియ్యానికి గాను ఇచ్చి పుచ్చుకునే పద్ధతిలో రసాయనిక ఎరువులు, విద్యుచ్ఛక్తి సరఫరాలను ముడిపెట్టాలని రాష్ట్ర జన సంఘం కార్యవర్గం విన్న యిక్కడ రెండవ రోజు సమావేశంలో ఆహార, వ్యవసాయ పరిస్థితిపై ఆమోదించిన ఒక తీర్మానంలో కోరింది.

రాష్ట్ర అవసరాలకు తగ్గట్టుగా రసాయనిక ఎరువులు కేటాయించవలసిందనికేంద్రాన్ని వత్తిడి చేయాలని కూడా తీర్మానం సూచించింది. ఈ తీర్మానం మహాసభలో ఛర్చకు వస్తుంది.

ధరలు అకాశాన్నంటుతున్నందువల్లను ఆహార పదార్థాలు లభ్యం కాకపోవడంవల్లను రాష్ట్రంలో ఆత్మహత్యలు, ఆకలి చావులు సంభవిస్తున్నాయనీ, ఈ పరిస్థితిని చక్కబరచకపోతే గుజరాత్, బీహార్ రాష్ట్రాలలో జరిగిందే, ఆంధ్రప్రదేశ్‌లో కూడా సంభవిస్తుందనీ తీర్మానం హెచ్చరిక చేసింది.

అమ్మకంచన్ను, మోటాటి వాహనాలు పన్ను పెరుగుదలవల్ల కార్యవర్గం అగ్రహం వ్యక్తం చేసింది. ఈ పన్నుల పెంపకంవల్ల ఆహార ధాన్యాల ధరలు మరింత పెరుగుతాయి.

రాష్ట్రాన్ని అంతటనీ ఒక ఆహార మండలంగా ప్రకటిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చినప్పటికీ రాష్ట్రంలో ఇంకా చెక్‌పోస్టులు కొనసాగుతూండటం దురదృష్టకరమనికూడా తీర్మానం తెల్పింది.

1953 లో రు. 40 కోట్లు మేరకు మాత్రమే ఉన్న రాష్ట్ర ప్రభుత్వం అప్పులు ఇప్పుడు రు. 1366.30 కోట్లుకు పెరిగినట్లు, ఆర్థిక పరిస్థితిపై కార్యవర్గం ఆమోదించిన తీర్మానం వివరించింది.

నిరుద్యోగుల సంఖ్య 4,91,756కి పెరిగినట్లు ప్రభుత్వం అందజేసిన సమాచారమే తెల్పుతున్నది.

అధికారపక్షంప్రజల అవసరాలను పట్టించుకొనక కాలాన్ని, వనరులను కూడా తన రాజకీయ అడంబరాలకు వినియోగించుకుంటున్నదని కార్యవర్గం ఆరోపించింది.

తాడేపల్లిగూడెంలో స్త్రీల కళాశాల

తాడేపల్లిగూడెం, మే 4: తాడేపల్లిగూడెం ప్రాంతంలో స్త్రీల కళాశాల ఏర్పరచవలసిన ఆవశ్యకతను పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టరు శ్రీ జి. కుమారస్వామిరెడ్డి ప్రస్తావించారు. పట్టణవాసులు రు. 3 లక్షలు నిధి సమకూర్చితే ఎలిమెంటరీ పథకం కింద తమ నిధులు నుండి 15 రాతం కళాశాలకు మంజూరు చేయుగలమన్నారు.

వోపోమాల్ట్ పారిశ్రామికవేత్త శ్రీ బి. జె. గోయెంకా లక్షన్నర రూపాయల విరాళం ప్రకటించారు. శ్రీ రేలంగి సీతారామయ్య సమ్మతంతో మూడు నాటక ప్రదర్శనలు ఏర్పరిచి లక్ష రూపాయలకు తక్కువ కాని నిధిని సమకూర్చగలమన్నారు. ఇంకా దాతలు వాగ్దానాలు చేశారు.

శ్రీ గోయెంకా పేరిట కళాశాల ఏర్పాటుకు నిర్ణయించారు. భాషన సభ్యులు శ్రీ ఆంజనేయులు స్వాగతం పలికారు. స్వ.వి

—:o:—

తాడేపల్లిగూడెం తాలూకా గ్రామోద్యోగుల సంఘం

తాడేపల్లిగూడెం, మే 4: తాడేపల్లిగూడెం తాలూకా గ్రామోద్యోగుల సంఘ వార్షిక సమావేశం శ్రీ కె. ఎస్. శంకరరావు అధ్యక్షతన జరిగింది. శ్రీయుతులు ఎం. వి. నారాయణరావు, నిడమర్తి సూర్యనారాయణరావు, టి. వి. కృష్ణారావు, టి. వి. సుబ్బారావు ప్రభృతులు ప్రసంగించారు. ఈ దిశగా కార్యవర్గం పని కలుగుతుంది.

శ్రీ అరవ విశ్వనాథం అధ్యక్షులు, శ్రీ పెక్కాల పూడి బసయ్య ఉపాధ్యక్షులు, శ్రీ లింగంచంద్రశేఖరం ప్రధాన కార్యదర్శి శ్రీ తల్లా ప్రగడ వెంకటకృష్ణారావు సంయుక్త కార్యదర్శి శ్రీ అడిని వెంకటేశ్వరరావు సహాయ కార్యదర్శి. స్వ.వి

—:o:—

శ్రీ ఎం. రంగనాథశాయి

విజయవాడ, మే 4: ఆంధ్రప్రదేశ్ రాజ్య పరిశ్రమల మండలుల సమాఖ్య ఉపాధ్యక్షులుగా 1974—75 సంవత్సరానికి శ్రీ ఎం. రంగనాథశాయి ఎన్నికయారు.

శ్రీ శాయి ఆంధ్రప్రదేశ్ చైర్మన్‌గా ఉన్నారు.

5-5 1974 ఆదివారం మొదలు 11-5 1974 శనివారం వరకు

★ మేషం (అశ్వ, భర, కృ పా)
వ్యాపారంలో ముఖ్యమైన వ్యక్తులను కల్సు కొంటారు. పాటివారితో గౌరవం లభిస్తుంది. వారం మధ్యలో ఆందోళనకు గురి కాగలరు. అనవసరమైన శ్రమ కలుగుతుంది. వారం ఆఖరులో వృత్తి వ్యాపారాలు బాగుంటాయి.

★ వృషభం (కృ2, 3, 4, పా, రోహి, మృగ. 1, 2 పా.)
అనవసరమైన సందేహాలు కలుగుతాయి. దైవ కార్యాలు నెరవేరతాయి. కుటుంబ సంతోషం లభిస్తుంది. ఇతరులతో కలసి చేసే వ్యాపారాలు బాగుంటాయి. వారం ఆఖరులో యెవరినీ విశ్వసించ నమ్మడం తగదు.

★ మిథునం (మృగ 3, 4, మి. ఆర్ద్ర, పున 1, 2, 3, పా.)
వృత్తిలో నూతనవకాశాలు లభిస్తాయి. ఆరోగ్యం బాగుంటుంది. ఆడంబరం కోసం వ్యయం చేస్తారు. రాజకీయ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. వారం ఆఖరులో మీ ప్రయత్నాలు సులువుగా నెరవేరతాయి.

★ కర్కాటకం (పున : 4 పా, పుష్య, ఆశ్రే)
స్థిరాస్తి వ్యవహారాలు బాగుంటాయి. బంధు మిత్రులను కల్సు కొంటారు. వృత్తిలో ఆదాయం పెరుగుతుంది. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి. వారం ఆఖరులో వ్యాపారంలో శ్రమమీద అనుకూలత లభిస్తుంది.

★ సింహం (మూల, పుబ్బ, ఉత్తర 1 పా).
వృత్తిలో అనుకూల వార్తల

కే. టి. కృష్ణమూర్తి ఆచ్చారిగారి
"మేల్ మాయిల్ మందు"
నల్లరంగు, యెర్రరంగు, పాడలు, దద్దులు, గజ్జి మరియు చెడ్డనీరు వ్యాపించినందున ఏర్పడు నిమగు పుట్టించు రణములకు
దీర్ఘకాల చర్మ రోగములకు ఉత్తమ నివారిణి
వివరములకు
సిద్ధ డాక్టర్ కే. టి. కృష్ణమూర్తి ఆచ్చారి & సన్సు
5/22, మేల్‌మాయిల్ P.O. (N.A.dt)

విందు భోజనములకు స్పెషల్ బియ్యం

* వివాహాది శుభకార్యములలో జరుపు విందు భోజనములకు, డిన్నరు పార్టీలకు స్పెషల్ బియ్యం నమ్మకమైన పాతని మావద్ద లభించును.
* ఇంటివద్ద మహిళలు తమ అమూల్యమైన కాలమును వృధాపరచి ప్రతి రోజు బియ్యం బాగుచేసుకోవలసిన సమస్య గాని, శ్రమగాని లేకుండా వడ్లు, నూకలు, రాళ్ళు, మట్టి గడ్డలు వగైరాలేకుండా మేమే పరిశుభ్రముగా బాగుచేయించి సప్లయి చేయుచున్నాము.
* తమకు బియ్యం కావలసినపుడు 73704 వ నెంబరుకు ఫోన్ చేసిన వెంటనే విజయవాడ పరిసర ప్రాంతములలో ఎచ్చటికైననూ 10 నిముషములలో ఆటోరిక్షాలో స్వల్ప చార్జీలతో హోమ్ డెలివరీ చేయబడును.
* మా వద్ద కొన్న బియ్యం మీకు నచ్చకపోయిన చో మా స్వంత ఖర్చులతో వాపసు తీసుకోబడును.

శ్రీ విజయ రైస్ కంపెనీ,
గవర్నరుపేట, విజయవాడ-2.

Suvarna

కావలెను
సబ్ డీలర్లు మరియు స్టాకిస్టులు
ఆంధ్ర ప్రదేశ్
అంతటా కావలెను
వివిధ పెస్టిసైడ్స్ మా వద్ద
రెడీ స్టాకు నుండి లభింపగలవు.
హైదరాబాదు మరియు విజయవాడలలో
త్వరలో డిపోలు తెరువబడనున్నవి.
వివరములకు సంప్రదించండి :
దేవిదయాళ్ (సీల్స్) ప్రైవేట్ లిమిటెడ్
రోడ్, బొంబాయి-10.

రాజీనామాలకోసం శాసన సభ్యులపై ఒత్తిడిని అరికట్టే బిల్లు

న్యూఢిల్లీ, మే 4: పార్లమెంటులోని లేదా శాసనసభలోని సభ్యత్వాలకు రాజీనామా యివ్వవలసిందిగా పార్లమెంటు సభ్యులపై లేదా శాసనసభ్యులపై జరిగే ఒత్తిడిని అరికట్టడానికి ఉద్దేశించిన రాజ్యాంగ సవరణ బిల్లును ప్రవేశపెట్టేందుకు లోక్‌సభ, నిన్న న్యాయశాఖమంత్రి శ్రీ హెచ్. ఆర్. గోఖలేకు అనుమతి యిచ్చింది.

బిల్లు ప్రతిపాదనకు అనుకూలంగా 120 వోట్లు, ప్రతికూలంగా 25 వోట్లు లభించాయి.

ఈ బిల్లు వల్ల కలిగే ప్రయోజనమేమి టంటే రాజీనామాలు స్వచ్ఛందంగా జరుగ లేదని వివాదాలలో తేలినట్లయితే సభాపతులు వాటిని ఆమోదించనవసరం లేదు.

పాలక పక్షం అధికారంలో కొనసాగడానికి ఈ బిల్లు తోడ్పడుతుందంటూ ప్రతిపక్షాలు దీనిని వ్యతిరేకించాలని. బిల్లుపై రాష్ట్రం అభిప్రాయాలను సేకరించాలని శ్రీ శరద్ యాదవ్ (డి. ఎం. కె.) సూచించారు.

ఫ్రాంక్ మొరేస్ మృతి

లండన్, మే 4 ఇండియన్ ఎక్స్‌ప్రెస్ మాజీ ప్రధాన సంపాదకుడు శ్రీ ఫ్రాంక్ మొరాస్ మొన్నరాత్రి ఇక్కడ ఒక ఆసుపత్రిలో మరణించారు. ఆయన వయస్సు 66 సంవత్సరాలు కొంతకాలంగా అస్వస్థులుగా వుంటున్నారు.

శ్రీ మొరేస్ మృతికి రాష్ట్రపతి శ్రీ వి.వి. గిరి, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి సంతాపం తెలియజేశారు.

సమ్మెలో పాల్గొంటే, ఉద్యోగాల నుంచి ఉద్వాసన: రైల్వే సిబ్బందికి మంత్రి హెచ్చరిక

న్యూఢిల్లీ, మే 4: "అక్రమ" రైల్వే సమ్మెలో పాల్గొనే వారు తమ ఉద్యోగాలను పోగొట్టుకోగలరని రైల్వే మంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రా నిన్న హెచ్చరించారు.

శ్రీ ఫెర్నాండెస్ ఇతర రైల్వే కార్మిక నాయకుల అరెస్టు పై నిన్న రాజ్యసభలో నాలుగున్నర గంటల పాటు జరిగిన చర్చకు శ్రీ మిశ్రా సమాధానమిస్తూ రైల్వే ఉద్యోగులు సాధారణపు సౌకర్యాలను కూడా ఉపసంహరించడం జరుగుతుందని చెప్పారు.

రైల్వేమంత్రి ప్రసంగానికి ప్రతిపక్ష సభ్యులు కొందరు అడ్డంకులు కల్పించారు.

విధేయులుగా ఉండే రైల్వే సిబ్బందికి కొన్ని ప్రత్యేక ప్రయోజనాలను కూడా కలుగచేయనున్నట్లు రైల్వే మంత్రి హామీ ఇచ్చారు.

ఈ ప్రయోజనాలలో అదనపు ఇంక్రిమెంట్లు వారి పిల్లలకు ఉద్యోగాలలో ప్రాధాన్యత ఇవ్వడం, రిటైరయ్యే వారి జాబితాలో ఉన్నవారి సర్వీసు పొడిగింపు మొదలైనవి ఉంటాయి.

సి. పి. ఐ. నాయకుడు శ్రీ భూపేష్ గుప్తా మాట్లాడుతూ ఈ ప్రకటన కవ్వింపు చర్యగా ఉన్నదని పేర్కొన్నారు. విధేయులుగా ఉన్న ఉద్యోగులలో అర్హులయినవారికి క్రమగతిని ప్రమోషన్‌లు ఇవ్వడం, అనేక రీతుల వారికి ప్రత్యేక గుర్తింపు ఉంటుందని కూడా శ్రీ మిశ్రా తెలిపారు.

మొత్తమ్మీద సమ్మెలో పాల్గొన్న సిబ్బందికి కూడా రైల్వేమంత్రి గట్టి హెచ్చరిక చేశారు. వారు తిరిగి ఉద్యోగాలలో చేరకపోతే వారు తమ ఉద్యోగాలను పోగొట్టుకోగలరనీ, వారికిచ్చిన సౌకర్యాలను ఉపసంహరించగలమనీ చెప్పారు. నిబంధనలను ఉల్లంఘించే వారికి తమ ఎ్యవస్థలో స్థానం లేదన్నారు.

పండుగలు జరపడానికి తాము ఇష్టపడే సిద్ధమేనని, రైల్వే ఉద్యోగులను దెబ్బతీసే ఉద్దేశం ప్రభుత్వానికి లేదనీ శ్రీ మిశ్రా పునరుద్ఘాటించారు. అయితే దుస్సాహస చర్యలను ప్రభుత్వం సహించదని స్పష్టం చేశారు.

బోనస్ కోర్కెను ప్రభుత్వం ప్రస్తుతం ఆమోదించజాలదని, దీనికి సరియైన పరిస్థితి సమయం రావాలన్నారు. రు. 190 కోట్ల అదనపు భారాన్ని ఇది వరకే ఆమోదించామన్నారు.

కేంద్ర ఉద్యోగుల జీతాలు పెంపుదల ఇక సాధ్యంకాదు

న్యూఢిల్లీ, మే 4: ఆర్థిక క్లిష్ట పరిస్థితి దృష్ట్యా కేంద్ర ఉద్యోగుల జీతాలు పెంపు చేయడం సాధ్యంకాదని ఆర్థిక మంత్రి శ్రీ వై. బి. చవాన్ నిన్న లోక్‌సభలో చెప్పారు. వేతనపు స్కేళ్లు, అలవెన్సులు తదితర ప్రయోజనాలకు సంబంధించి యీనాడరకే నిర్ణయించిన వాటిని తిరిగి పరిశీలించడం జరుగదన్నారు.

కేంద్ర ప్రభుత్వఉద్యోగుల సమిష్టి కోర్కెల పత్రం వివిధ ఉద్యోగుల సంఘాలనుండి వివిధతారీకులలో గతనెలలో అందినవన్నారు.

మూడవవేతన నిర్ణాయక సంఘం సిఫారసులపై చేసిన మెరుగుదలవల్ల సాలీనా ఆరు కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందని ఒకే పర్యాయం అయే మొత్తబడి ఖర్చు 25 కోట్ల రూపాయలని శ్రీ చవాన్ వివరించారు.

మూడవ వేతన నిర్ణాయక సంఘం సిఫారసులపై రెండవ, మూడవ, నాలుగవశ్రేణి ఉద్యోగులకు సంబంధించి కేంద్రం 13 నోటిఫికేషనులు జారీ చేసిందని శ్రీ చవాన్ చెప్పారు. వివిధ శాఖలలో పనిచేస్తున్న 75 శాతం సివిల్ ఉద్యోగులకు ఇవి వర్తిస్తాయి. సవరించిన వేతనపు స్కేళ్లను రైల్వేశాఖవారు కూడా ప్రకటించారు.

స్వాతంత్ర్య దేశానికి తగిన విద్యా విధానం లేకపోవడమే నేటి అనర్థాలకు మూలం

— విద్యామంత్రి హెచ్చరిక

("స్వకీయ విలేఖరి")

గుడివాడ, మే 4: బ్రిటిష్ విద్యా విధానంలో మార్పులు మాత్రం చేసుకుని దానిని అనుసరిస్తున్నామే కాని స్వాతంత్ర్య భారత దేశానికి తగిన విద్యావిధానాన్ని రూపొందించుకోలేదని, దేశవ్యాప్తంగా ఉన్న అసంతృప్తికి ఇది ప్రముఖ కారణమనీ ఆంధ్ర అనుబంధ కళాశాలల అధ్యాపకుల సంఘం ఆధ్వర్యాన నిన్న ఇక్కడ ఎ. ఎస్. ఆర్. కళాశాలలో ఏర్పాటయిన విద్యావిషయక మహాసభను ప్రారంభిస్తూ రాష్ట్ర విద్యామంత్రి శ్రీ మండలి వెంకట్కృష్ణారావు పేర్కొన్నారు.

విద్యాభివృద్ధికి కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నామే కాని అది దేశానికి ఎంత ఉపయోగపడుతోందని ఆయన ప్రశ్నించారు. విద్యార్థులకు భవిష్యత్తు అంధకారంగా వుండడం, చదివి వ్యవసాయం చేయడాన్ని నామర్దాగా భావించడం దురదృష్టకరమంటూ, ఉద్యోగ కాంక్ష కాక, కష్టపడి పనిచేయాలనే భావాన్ని విద్య కలుగచేయాలన్నారు. ప్రస్తుత విద్యావిధానం నిరుద్యోగులను పెంచే కార్యక్రమంగానే వుంది కాని ఉపాధిని కల్పించేదిగాలేదనీ, దేశానికి సమాజానికి అవసరమైన విద్యావిధానాన్ని రూపొందించుకోవాలనీ అన్నారు.

ఎన్నిరంగాలలో ముందుకు వెళ్లినా నైతికంగా పతనం చెందుతున్నామంటూ, పరీక్షలలో కాపీలు చేయడంవల్ల విద్యార్థులు దెబ్బతింటున్నారనీ, వారిలో నీతి, నిజాయితీలు క్రమశిక్షణ, కర్తవ్య నిర్వహణ అలవర్చాలనీ, నిర్మాణాత్మక దృక్పథం అలవడేటట్లు వారిని తీర్చిదిద్దాలనీ శ్రీ కృష్ణారావు సూచించారు. విద్యార్థులలో అశాంతికి కారణం వారిలో ఆశాభావం లేకపోవడం, బాధ్యతలను గుర్తించకపోవడమన్నారు.

యు. డి. సి. వేతనాలను ప్రస్తావించి రాష్ట్రాల ఆర్థిక స్థితిగతులను పరిశీలించాలని కోరారు. కేంద్రం ఇచ్చే గ్రాంటు శాశ్వతంగా యిస్తే, ఈ స్కేల్స్‌ఆమలుకు చిక్కు వుండదన్నారు. అన్ని దృక్పథాలతోను ఈ విషయాన్ని పరిశీలించాలని కోరారు.

ఎ. ఎస్. ఆర్. కాలేజి ప్రిన్సిపాల్ డాక్టరు వై. వెంకటేశ్వరరావు స్వాగతం చెప్పారు. ఆంధ్ర విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ శ్రీ ఎన్. శ్రీనివాసన్ సభకు అధ్యక్షత వహిస్తూ, ప్రస్తుత పరీక్షా విధానాన్ని రద్దు చేయాలనీ, సరియైన విద్యావిధానం ఉన్నప్పుడే సాంకేతిక విప్లవం సాధ్యంకాగలదన్నారు.

సమగ్ర విద్యా బిల్లు పరిశీలన సంఘం అధ్యక్షుడు శ్రీ ఎం. వి. రాజగోపాల్ మాట్లాడుతూ ప్రతిదేశంలోను విద్యారంగంలో అనేక సమస్యలుఉన్నాయనీ, వనరుల కొరత, విజ్ఞానాన్వేషణకు సౌకర్యాల కొరత ముఖ్య సమస్యలనీ అన్నారు. ప్రణాళికలో ప్రాధాన్యతలను నిర్ణయించి, విద్యలో ఒక రంగాన్ని అభివృద్ధి చేయాలని సూచించారు.

అధ్యాపక సంఘం కార్యదర్శి శ్రీ ఎం. జె. మాణిక్యరావు రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, గవర్నర్ ప్రభృతులు పంపిన సందేశాలను చదివారు. తొలుత శ్రీ పి. భాస్కరరావు స్వాగతం చెప్పారు.

విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీ కె. వి. వి. సుబ్బరాజు, ఎన్. సి. ఇ. ఆర్. టి. డైరెక్టర్ శ్రీ డి. గోపాలకృష్ణన్, ఈ సంస్థ కళాశాల విభాగం అధిపతి శ్రీ ఐ. వి. చలపతిరావు, శాసన మండలి సభ్యుడు శ్రీ కొల్లూరి కోటేశ్వరరావు ప్రభృతులు హాజరయ్యారు. వివిధ ప్రాంతాలనుంచి 300 మంది ప్రతినిధులు వచ్చారు.

పెంచిన డి. ఎ. ను 1971 అక్టోబరు 1 నుంచి అమలు చేయాలని కోరుతూ విద్యామంత్రికి ఆంధ్ర విశ్వవిద్యాలయ అనుబంధ కళాశాలల సంఘం ఒక విజ్ఞప్తి పత్రాన్ని సమర్పించింది. సానుభూతితో పరిశీలించగలమని విద్యామంత్రి హామీ ఇచ్చారు.

సమ్మె నోటీసు ఉపసంహరించి సంప్రతింపులు జరుపండి

— ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మే 4: ఆర్థిక రంగంలో దేశం క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొంటున్నదని ఉత్పత్తి ఎక్కువ చేసి, దానిని సరిసమాన్యంగా పంపిణీ జరిగేట్లు చూడాలని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు తమ రేడియో ప్రసంగంలో వివరించారు.

రైల్వే పనివారి సమ్మె వల్ల తీవ్ర పరిణామాలు తత్ఫలం కాగలవన్నారు. సమ్మె ద్వారా రైల్వే పనివారు ఏమి సాధింపగలమని ఆశిస్తున్నారన్నారు. సమ్మె వల్ల వస్తువుల కొరత ఏర్పడుతుందని, ధరలు మరింత పెరుగవచ్చు నని శ్రీ వెంగళరావు అన్నారు. రైల్వే పనివారు మరి అన్ని వర్గాల వారు యిబ్బందులు గురి కాగలరన్నారు. బలహీన వర్గాలు మరింత బాధలకు గురవుతారన్నారు. అదనపు సమ్మె జరగడం తటస్థిస్తే శాంతి భద్రతల పరిరక్షణకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుంది. విధేయులైన పనివారిలోను తదితర వర్గాల ద్వారాను అవసర రైల్వే సర్వీసులను నిర్వహిస్తారని అన్నారు చెప్పారు.

రైల్వే పని వారు సమ్మె నోటీసు ఉపసంహరించుకుని సంప్రతింపులు తిరిగి ప్రారంభించడం మంచిదన్నారు.

పని చేయడానికి యిష్టపడేవారికి ప్రభుత్వం పూర్తి రక్షణ కల్పిస్తుందన్నారు. సమ్మె కాలంలో పని చేసిన వారికి బహుమతి లభిస్తుందని రైల్వే అధికారులు తమకు తెలియజేశారన్నారు.

ఒక వేళ సమ్మె ప్రారంభమైతే సమ్మె చేస్తున్నవారు పని చేయబడిన వారిని అడ్డుపెట్టారని తాము ఆశిస్తున్నామని శ్రీ వెంగళరావు అన్నారు.

పరిస్థితిని అవకాశంగా తీసుకుని సంఘ విద్రోహకర వ్యాపారులు అవసర వస్తువుల కొరతను సృష్టించకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు.

మామూలు పరిస్థితి ఏర్పడే వరకు సహనం చూపవలసిందిగా ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు.

పూనాలో మెరపుసమ్మె ఉపసంహరణ

పూనా, మే 4: రెండు రోజులుగా చేస్తున్న మెరుపు సమ్మెను నిన్న అర్ధరాత్రి నుంచి ఉపసంహరించుకోవాలని పూనా రైల్వే ఉద్యోగుల సంఘం నిశ్చయించుకున్నట్లు ఒక బహిరంగ సభలో ప్రకటించారు.

రూర్కీలో బాష్పవాయు ప్రయోగం

రూర్కీ, మే 4: ఇక్కడి రైల్వే కార్యాలయాల పై రాళ్ళు రువ్వి, ఆఫీసర్లను ఘెరావ్ చేసిన రైల్వే ఉద్యోగుల గుంపును చెదరగొట్టడానికి పోలీసులు బాష్పవాయువును ప్రయోగించారు.

—:o:—

జి. టి., మెయిల్

మద్రాసు, మే 4: మద్రాసు నుంచి గత రాత్రి గ్రాండ్‌ట్రంక్ ఎక్స్‌ప్రెస్, హావుర మెయిల్ ప్రత్యేక రైళ్లుగా బయలుదేరాయి.

కావలెను

నిడదవోలు వెంట్‌అంబ్రోసు హైస్కూలులో పనిచేయుటకుఅర్హత, మంచిఅనుభవముకలిగిన హెడ్మాస్టరుకావలెను. టీచర్లు,ఇంగ్లీషుటోధనార్హతలు కలిగి యుండవలెను. దరఖాస్తులు 10.5.74లోగా పంపవలెను:— కరస్పాండెంటు

కావలెను

ఇంగ్లీషు, తెలుగు మీడియం కాన్వెంటు స్కూలులో పని చేయుటకు ఆంగ్లో ఇండియన్స్, బాలసేవికలు, సెకండరీగ్రేడ్, బి.ఇడి. ఉపాధ్యాయినులనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి, సంగీతం, భరతనాట్యంలో ప్రావీణ్యత ప్రత్యేక అర్హతగా గుర్తింపబడును.

Santhi Balavidyalayam
Velagaletivari st, Vijayawada-1

జ్యోతిష గ్రంథం

హస్తసాముద్రిక సర్వస్వం

పామిస్ట్రీలో మీకు ఏమాత్రం అభిరుచివున్నా, అదృష్టంపైన, భవిష్యత్తుపైనమక్కువున్నా, చదివితీరవలసిన పుస్తకం. స్వయంగా మీరే మీ జీవిత రహస్యాన్ని తెలుసుకోడానికి వీలుగా అనేక పటాలతోనూ వివరించడినచక్కనితెలుగు గ్రంథం.

రచన: శాస్త్రి. వెల: రూ. 10.00

SARVARI PUBLICATIONS
68, Mari Amman Koil St.
Koyyathopu, Madras-24.

అమ్మకము

గుంటూరులో పాత పట్టాభిపురములో 4 పక్కా బిల్డింగు అమ్మబడును. వివరములకు లెఫ్టినెంటు కర్నల్, పి. ఆర్. కె. మూర్తి, గుంటూరుమెడికల్ కాలేజి,ఎన్.సి.సి.యూనిట్.

రేడియో ట్రైనింగ్

ఉచిత భోజన వసతులతో కూడిన రేడియో మెకానిక్స్ & other courses ట్రయినింగ్ యివ్వబడును. Jobs Guarantee వివరములకు 1 రూ. పోస్టేజీతో B.T. & T.T.college(GOVTRegd)Guntur4

వైద్యం

నత్తియుందా? డాక్టర్ నూరాలీకర్ "అంటిస్టామర్‌సెట్" వాడి చక్కగా మాట్లాడండి. అనేకులులాభపడ్డారు. Ramakant Bros 480 Shanwarpeth, Poona-30. ఉత్తరాలు ఇంగ్లీషులో వ్రాయండి.

అమ్మకము

సరిక్రొత్త 16MM రష్యన్ ప్రొజెక్టర్ UKRINA-4 రెడిస్టాకునుండి లభించును.—మరియు మంచి కండిషనులో వున్న VICTOR (Made in England) ఆటోమాటిక్ 16 MM సౌండ్ ప్రొజెక్టర్ అమ్మకమునకు కలదు. వివరములకు :
సప్లైర్ ఎలక్ట్రానిక్స్, సాదారంగంచాళ్, విజయవాడ—1. ఫోన్ : 75850.

మాచర్ల గ్రామ పంచాయతి
Roc No. 284/74 A2
తిరిగి వేలంపాట ప్రకటన

గుంటూరు జిల్లా పల్నాడు తాలూకా మాచర్ల గ్రామ పంచాయితీ తాలూకు పన్నుల దాఖలా అయిలము 10—5—74 తేదీ సుక్రవారము ఉదయము గం. 11.00 నుండి పంచాయతి ఆఫీసు వద్ద పంచాయతి ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచే గాని లేదా వారి అధికారము పొందిన వారిచే గాని బహిరంగ వేలము చేయబడును. పాటలో పాల్గొనదలచిన వారు ముందుగా నిర్ణయించిన ధరావతు చెల్లించి సాల్వెన్సు సర్టిఫికేటు దాఖలు చేసి మాత్రమే పాటలో పాల్గొనవలెను.

షెడ్యూలు.

1. పబ్లిక్ హుర్కెటునందుది. 15.5.74 నుండి 31.3.75 వరకు రుసుములు వసూలు హక్కు. ధరావత్తు: రు. 300.00

వేలము షరతులు మరియు యితర వివరములుఆఫీసు పని వేళలందుతెలుసుకొనవచ్చును.

(సం.) కె. వి. రాఘవయ్య.
తేది 1—5—74 ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

మాచర్ల గ్రామపంచాయతి
టెండరు నోటీసు

గుంటూరుజిల్లా, పల్నాడు తాలూకా మాచర్ల గ్రామ పంచాయితీకి యీ దిగువ షెడ్యూలు దాఖలా జటములు సప్లయి చేయుటకు సీలువేయబడిన టెండర్లు 10.5.74వ తేది సాయంత్రము గం. 3—30 వరకు పంచాయితి ఆఫీసునందు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు గారిచే గాని లేదావారి అధికారముపొందిన వారిచేగాని అందుకొనబడును. మరియు అదే రోజు సాయంత్రము గం. 4—00 లకు హాజరైన టెండరుదార్లు లేదా వారిఏజంట్లు సమక్షములో వచ్చిన అన్ని టెండర్లు పరిశీలింపబడును.

షెడ్యూలు

1. పంచాయితీ లిమిట్స్‌నందు 30 మీటర్లలోతు, 15 సెం. మీటర్ల వ్యాసమీటరు కలిగి గంటకు 6000 గాలన్ల నీటిని డిశ్చార్జి చేయుటోర్‌వెల్‌కు సబ్‌మెర్సిబుల్ పంపు సప్లయిచేసివర్కింగ్ కండిషన్‌లో అమర్చుట :—
ధరావత్తు : రు. 500—
2. పంచాయితీ రబ్బిష్ బండ్లకు కావలసిన ఎ.డి.వి. టైర్లు,ట్యూబులు 500 × 19 సైజు సప్లయి చేయుట.
ధరావత్తు : రు. 50—

టెండరు షరతులు, తదితర వివరములు ఆఫీసు పని వేళలయందు తెలుసుకొనవచ్చును.

కె. వి. రాఘవయ్య,
1.5.74. ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

హోండ్‌లూం పెట్టాలకు అందు డిప్లొమా (ప్రవేశపు నోటీసు)

ఆల్ ఇండియా హోండ్‌లూం బోర్డువారిచేత నేలం (తమిళనాడు) నందు గల ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోండ్‌లూం టెక్నాలజీ యందు హోండ్‌లూము టెక్నాలజీలో డిప్లొమా పొందుటకు అవకాశము కోర్సులో ప్రవేశము పొందుటకు యీ క్రింది సంతతియందు దరఖాస్తులు కోరబడుచున్నవి.

ఇది 3 యేండ్ల కాలపరిమితి గల స్పెషలైజేషన్ కోర్సు. ఇది జూలై 1 జూలై 1974 నుండి ప్రారంభింపబడుచున్నది.

ఎస్.ఎస.సి విద్యార్హతలు: సైన్సు, మేథమేటిక్స్, మరియు ఇంగ్లీషు సబ్జెక్టులుగ గలిగియుండాలి, ఎస్. ఎస్. సి, హైస్కూల్, ఎస్. సి, మెట్రిక్యులేషన్ తత్సమానము మరియు పరీక్షయందు ఉత్తీర్ణత అయియుండవలెను.

అభ్యర్థుల సీట్ల సంఖ్య: ఈ కోర్సు నందు ప్రవేశము పొందుటకు ఆంధ్రప్రదేశ్ స్టేటు నుండి అభ్యర్థులు ఎనిమిది(8)అభ్యర్థులు యిన్నిక చేయబడెదరు.

స్టయిపెండ్: నెల ఒకటికి రు. 60/— వంతున ఎన్నుకొనబడిన అభ్యర్థులకు యీ కోర్సు పూర్తి అగువరకు, ఇది నెలకొక్కటే చెల్లించబడును. ఈ కోర్సుకు యిట్టి ట్యూషన్ ఫీజు గాని చార్జి చేయబడదు.

ఇతర వివరములన్నియు సమాచారము వచ్చుటకిన్ని, వంశపారంపర్యపు చేనేత కార్మిక వారి బిడ్డలకు ప్రాధాన్యత చూపబడును. చేనేత వారుకాని యితర వర్గజనులు, అభ్యర్థులు కూడా దరఖాస్తు చేయుచున్నారు. వారు మెరిట్ ప్రాతిపదికపై యెన్నుకొనబడెదరు. అభ్యర్థులందరు హైదరాబాద్ నందు జరుగు ఐదు ఇన్‌టర్వ్యూకు తమ స్వంత ఖర్చులతో హాజరు కావలసియున్నారు.

అందుకు సంబంధించిన దరఖాస్తులను, (1)డైరక్టరు, హైదరాబాద్ హోండ్‌లూం సెంట్రల్ కో ఆపరేటివ్ అసోసియేషన్, హైదరాబాద్ మరియు (2) ఎపి నేచ్ మేనేజరు, ఆంధ్రా హోండ్‌లూంసెంట్రల్ కో ఆపరేటివ్ సొసైటీ, విజయవాడ వారి నుండిగాని, 35 పైసలు అతికించబడ్డ స్వంత శీర్షను వ్రాయబడిన కవరు పంపి, పొందవచ్చును.

దరఖాస్తులు అందుకొనుటకు ఆఖరుతేది 25—5—1974.

డైరెక్టర్ ఆఫ్ హోండ్‌లూమ్స్ అండ్ టెక్స్‌టైల్స్,
బర్కట్‌పురా, హైదరాబాద్—27. (ఆ. ప్ర.)

Books & Periodicals

Account Test (Andhra Pradesh) previous years Questions with Answers and Guides for: Part I, II, Executive Officers & P.W.D. officers, Tests available. Prospectus' free. Account Test Institute, 12/1-B. Police Commissionerate, office Road, Egmore, Madras-600008.

హోమియోపతి

హోమియోపతి వైద్య విధానమును తెలుగులో నేర్చుకొనండి. వివరములకు :—
Indian Homoeopathy Institute, Kumbakonam-612001.

అమదాలవలస కో-ఆపరేటివ్ అగ్రికల్చరల్ అండ్ ఇండస్ట్రియల్ సొసైటి లిమిటెడ్, అమదాలవలస. తేది 1-5-1974.

బహిరంగ విషయ పంచదారఅమ్మకమునకు టెండర్లు

1973—74 వృత్తికి సంబంధించి డి. 30 గ్రేడు పంచదార 3525 క్వింటాళ్లు కొనుగోలు చేయుటకు "పంచదార టోకు వ్యాపారము చేయుటకు లైసెన్సు పొందిన వారి నుండి సీలువేసిన టెండర్లు, ఈ క్రింద పంతొమ్మిదవ తేదీ వారం అమ్మకమునకు నిర్ణయించిన తేదీలలోగా కోరబడుచున్నవి.

టెండర్లు స్వీకరించుటకు

వారము	బస్తాల సంఖ్య	టెండర్లు స్వీకరించుటకు చివరి తేదీ, సమయం
1 నుండి 7 వరకు	885	7—5—74 సా: 4 గం.
8 నుండి 15 వరకు	880	11—5—74 సా: 4 గం.
16 నుండి 22 వరకు	880	16—5—74 సా: 4 గం.
23 నుండి 31 వరకు	880	23—5—74 సా: 4 గం.

టెండర్లను స్వయంగా దాఖలు చేయవచ్చును. లేదా పోస్టులో పంపవచ్చును. టెండర్లను పైన నిర్ణయించిన ఆయా తేదీలలో సా: 4—30 గంటలకు హాజరైన టెండర్ల సమక్షంలో తెరవెదరు. అమ్మకమును ఫ్యాక్టరీ నిర్దేశించిన షరతులు, నిబంధనలకు లోబడి జరాలు చేయబడును.

టెండరు ఫారములు, అమ్మకపు షరతులు, నిబంధనలను పెట్టు /1కి రు. 2వంతున చెల్లించి ఫ్యాక్టరీ ఆఫీసులో పని రోజులలో పని సమయములో పొంద వచ్చును.

(సం) జె. రావుబాబు,
మేనేజింగ్ డైరెక్టరు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

మూపరింటెండింగు ఇంజనీరు పి.డబ్ల్యు.డి.వారి ఆఫీసు, టి.బి.పి.హెచ్.ఎల్.సి. సర్కిల్, అనంతపూరు.

ఎల్ టెండరు నోటీసు నెం 1611/M/తేది 20.4.74

ఈ క్రింద వివరించిన పనులకు, విడివిడిగా రిజిస్టర్డు కంట్రాక్టర్లనుండి G.O.Ms. నెం. 1077, తేది 10—7—1967 మేరకు రిజిస్టరైనవారినుండి లంప్‌సం విధానమునకు సీలువేసిన టెండర్లను మూపరింటెండింగు ఇంజనీరు, పి. డబ్ల్యు. డి., టి. బి. పి. హెచ్. ఎల్. సి. సర్కిల్, అనంతపూరు వారిచేత తేది 25—5—74 న సా. 3 గంటలవరకు అందుకొనబడును.

వరుస నెం.	పని వివరము	ఎర్నెస్టు డిపాజిట్టు సొమ్ము	టెండరు షెడ్యూళ్ల ఖరీదు	ఈక్రింది నోట్‌ప్రకారం ఆయా ఖాతాలకు టెండరుఖరీదు ఇ.ఎం.డి.చెల్లించవలసిన ఆఫీసరు పేరు	టెండరు షెడ్యూళ్లకు దరఖాస్తులు అందుకొను ఆఖరు తేదీ	షెడ్యూళ్లు వితీదినుండి సప్లయి చేయు గడువు కాలము	పని పూర్తి చెట్టుటకు అర్హులైన కంట్రాక్టర్ల తరగతి
1	2	3	4	5	6	7	8	9
1.	టీవి కి. మీ. 2.800 నుండి కి. మీ. 4.000 వరకు గుత్తి పబ్ బ్రాంచి కెనాల్ త్రవ్వుట. (నిలువ పని)	రు. 10000	రు. పై. 20.60	ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, పి.డబ్ల్యు.డి. గుంతకల్లు బ్రాంచి కెనాల్ డివిజన్, గుంతకల్లు.	16.5.74	20.5.74 మరియు 21.5.74	9 నెలలు	క్లాసు I & II సివిల్ కంట్రాక్టర్లు
2.	టీవి కి. మీ. 4.000 నుండి కి.మీ. 4.670 వరకు గుత్తి సబ్— బ్రాంచి కెనాల్ త్రవ్వుట. (నిలువ పని)	8000	20.60	డిటో	డిటో	డిటో	డిటో	I, II & III తరగతి సివిల్ కంట్రాక్టర్లు

2. టెండర్లు తేది 25—5—74 నాడు సా. 3—15 గంటలనుండి తెరువబడును. అప్పుడు టెండరర్లుగాని లేక వారి అధికారముగల ఏజెంట్లుగాని హాజరుకావచ్చును.
3. టెండర్లు నిర్ణీత ఫారములోనే ఉండవలెను. వీనిని దరఖాస్తుమీద, సదరు టెండరు షెడ్యూలు ఖరీదు క్రింద "P.W. III other remittances" ఖాతాకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, పి.డబ్ల్యు.డి. గుంతకల్ బ్రాంచి, కెనాల్ డివిజన్, గుంతకల్ వారికి అందునట్లు చెల్లించి పొందిన చలానా దాఖలుపర్చి, సూపరింటెండింగు ఇంజనీరు పి. డబ్ల్యు. డి., టి. బి. పి. హెచ్. ఎల్. సి. సర్కిల్, అనంతపూరు వారి ఆఫీసునందు పైన తెలుపబడిన తేదీలలో పొందవచ్చును. ఏ పరిస్థితులలో కూడా టెండరు షెడ్యూళ్ల ఖరీదు తిరుగి జమ యివ్వబడదు.
4. టెండర్లు తమ దరఖాస్తులందు స్పష్టముగా తెలియజేసినవేగాని, టెండరు డాకుమెంట్లు పోస్టు ద్వారా పంపబడవు. అట్లు పంపకోరినయెడల వారు అదనముగా రు. 4—00 (రూపాయలు నాలుగు మాత్రము) టెండరు షెడ్యూలు ఖరీదుతోకూడా చెల్లించవలెను. టెండరు డాకుమెంట్లు రవాణాలో జరుగగల ఆలస్యములకు లేక నష్టములకు యీ క్రిం

ఉచితం!

ఈ అందమైన

రు.38

ఖరీదు చేసే

వెస్ట్‌క్లాక్స్ పెండ్యులమ్ గోడగడియారం

ప్రతి ఒక్క 400 మి.మి. టేబిల్

రాలిఫాన్తో





త్వరపడండి! పరుకు ఉన్నంతవరకే యిది అమ్మబడును!

U/R.F (P)-6 TEL

ఆంధ్ర ప్రదేశ్‌లో యిది పరిమితం.

తయారీదారులు: రాలి ఎంటర్‌ప్రైసెస్, 141, దుర్గా భవన్, అవ్వవరి రోడ్, సికింద్రాబాద్ (ఆ.ప్ర.) ఫోన్ నం. 76516

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము

ప్రజాపనులు, రహదారులు మరియు భవనముల శాఖ

సూపరింటెండింగు ఇంజనీరువారి కార్యాలయము, నెల్లూరు సర్కిలు, నెల్లూరు. టెలిఫోను నంబరు 1085

టెండర్ నోటీసు నం. 3/74-75 తేది 16—4—74

పేర్కొనిన టెండర్లు లమ్‌సమ్ కాంట్రాక్టు పద్ధతిపై నెల్లూరు రహదారులు మరియు భవనములశాఖ నెల్లూరు సర్కిలు సూపరింటెండింగు ఇంజనీరు వారిచే యీ క్రింద ఉదహరించబడిన పనులకు ఎదురుగా సూచించిన ప్రకారము రిజిష్టరు అయిన కంట్రాక్టర్ల నుండి తేది 23—5—74 మధ్యాహ్నము 3 గంటలవరకు (ఐ. యస్. టి.) నెల్లూరులో వారి కార్యాలయము వద్ద తీసికొనబడును. టెండర్లు అదే రోజు 3—30 గంటలకు మధ్యాహ్నము సూపరింటెండింగు ఇంజనీరువారిచేగాని, వారి ద్వారా అధికారము పొందిన వారిచేగాని తెరవబడును.

టెండరు షెడ్యూలు కొరకు దరఖాస్తు చేసుకొనువారు తాము సివిలు పనులకు సరియుగు క్లాసులో కంట్రాక్టరుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ప్రజాపనులశాఖలో రిజిష్టరు అయినట్లు దాఖలా చూపవలయును.

వరుస నెం.	పని యొక్క పేరు	పనికి సంబంధించిన నిర్మాణ అంచనా విలువ	టెండరు షెడ్యూలు అమ్మే తేదీ	టెండరు షెడ్యూలు అమ్మే స్థలము	పనులు పూర్తి చేయు కాలము	టెండరు షెడ్యూలు అమ్మే స్థలము
		రు.		రు.		
1.	నెల్లూరు — పాదలకూరు — సైదాపురం రోడ్డు కి. మీ. 42.00 నుండి 46.00 వరకు ప్రత్యేక మరమ్మత్తులు చేయుట.	నెల్లూరు 72.10	1875	9 నెలలు	I నుండి III
2.	నెల్లూరు — పాదలకూరు — సైదాపురం రోడ్డు కి. మీ. 46.00 నుండి 50.00 వరకు ప్రత్యేక మరమ్మత్తులు చేయుట.	నెల్లూరు 72.10	1845	9 నెలలు	I నుండి III
3.	నెల్లూరు — పాదలకూరు — సైదాపురం రోడ్డు కి. మీ. 50.00 నుండి 54.10 వరకు ప్రత్యేక మరమ్మత్తులు చేయుట.	నెల్లూరు 72.10	1980	9 నెలలు	I నుండి III
4.	ఒంగోలు — నంద్యాల రోడ్డు కి. మీ 72.00 నుండి 77.00 వరకు ప్రత్యేక మరమ్మత్తులు చేయుట.	ఒంగోలు 72.10	1350	9 నెలలు	I నుండి III
5.	ఒంగోలు — నంద్యాల రోడ్డు కి. మీ. 77.00 నుండి 82.00 వరకు ప్రత్యేక మరమ్మత్తులు చేయుట.	ఒంగోలు 72.10	1500	9 నెలలు	I నుండి III

టెండరు షెడ్యూలు కొరకు సూపరింటెండింగు ఇంజనీరు (రహదారులు— భవనములు) నెల్లూరు సర్కిలు, నెల్లూరు వారికి 13—5—74 తేది సాయంత్రం 5 గంటలలోగా వరుసగా దరఖాస్తులు సంపవలయును. దరఖాస్తులలో టెండరు షెడ్యూలు ఖరీదు వాటి కాలములో సూచించిన విధముగా ఆ పనికి సంబంధించిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (రహదారులు— భవనములు) డివిజను వారి ఖాతాకి "882 పి.డబ్ల్యు. III అదర్ రెమునెరేషన్స్" పద్దునకు ఏ గవర్నమెంటు ట్రెజరీలోనైనా జమచేసిన చలానా జతచేసి సంపవలయును. టెండరు షెడ్యూలు ఖరీదు ఏ పరిస్థితులలోనూ యందున వాపసు యివబడదు.

పైన ఉదహరించిన ప్రకారము ప్రథమ ధరావతు సొమ్ము నెదరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (రహదారులు—భవనములు) డివిజను వారి ఖాతాకి "843 సివిల్ డిపాజిటు రెవెన్యూ డిపాజిట్సు"కు చెల్లించిన చలానాలు నెదరు టెండరులో జతపర్చవలయును. అట్టి ప్రథమ ధరావతు సొమ్ము చెల్లించిన చలానాలు జతపరచబడని టెండర్లు పరిగణింపబడవు.

టెండరు షెడ్యూలులు తేది 15—5—74 నుండి 18—5—74 వరకు పైన ఉదహరించిన పనులకు సూపరింటెండింగు ఇంజనీరు వారి కార్యాలయము నుండి ఆఫీసు పని చేయు కాలపరిమితులలో పొందవలయును. సొమ్ము ద్వారా టెండరు షెడ్యూలులు సంపబడవు. టెండరు షెడ్యూలులు సూపరింటెండింగు ఇంజనీరు వారి కార్యాలయము వద్దకు వచ్చి స్వయముగా తీసికొనవలయును.

పనిని సూపరింటెండింగు ఇంజనీరు వారు ఏ టెండరు నైనను, లేదా మొత్తము టెండర్లనైనను, ఏ కారణము తెలుపకయే తిరస్కరించు అధికారము కలిగియున్నారు.

(సం) సయ్యద్ బాద్‌షా మొహియుద్దీన్.

సూపరింటెండింగు ఇంజనీరు, (రహదారులు, భవనములు) రహదారులు మరియు భవనముల శాఖ, నెల్లూరు సర్కిలు, నెల్లూరు.

పేరుభొట్లపాలెం పనికి నిధులు: శ్రీ సిద్ధారెడ్డి సాక్ష్యం

ఆంధ్రపత్రిక ప్రతినిధి

హైదరాబాద్, మే 4: పేరుభొట్లపాలెం మిట్టప్రత్యేకం కంట్రాక్టు యిచ్చే విషయంలోను ఇందుకు సంబంధించిన అంశాలలోను తాను ఎన్నడు పి. డబ్ల్యు. డి. కార్యదర్శిని దాటవేయాలని చూడలేదని ఆయన చెప్పే అభ్యంతరాలను ఎప్పుడూ పరిశీలించే వాడినని మాజీ ఇరిగేషను మంత్రి శ్రీ శీలం సిద్ధారెడ్డి మొన్న ఉదయం ఈ వ్యవహారం దర్యాప్తు చేస్తున్న న్యాయమూర్తి శ్రీ అల్లాడి కుప్పుస్వామి ముందు తమ సాక్ష్యం కొనసాగిస్తూ చెప్పారు. శ్రీ సిద్ధారెడ్డి సాక్ష్యీకరణ మొన్నటితో పూర్తి అయింది.

పేరుభొట్లపాలెం మిట్ట ప్రత్యేకం వ్యవహారం దర్యాప్తు చేస్తున్న న్యాయమూర్తి శ్రీ కుప్పుస్వామి సంఘం ఇకపూర్వపు ఆర్థిక సలహాదారు ఏండి మాత్రం సాక్ష్యం నేరకరించవలసి వుంది. మాజీ చీఫ్ ఇంజనీరు స్వర్గీయ టి. సి. కృష్ణారావు తరపు న్యాయవాది శ్రీ ఆర్. భాస్కరరావు, వెనుకటి రాజగోపాలరెడ్డి కంపెనీ తరపు న్యాయవాది శ్రీ వి. ఆర్. రెడ్డి, పి. డబ్ల్యు. డి. శాఖ పూర్వపు సంయుక్త కార్యదర్శి తరపు న్యాయవాది శ్రీ కె. ఎస్. రెడ్డి మాజీ మంత్రిని పరీక్షించారు.

పేరుభొట్లపాలెం పనికి రేట్లు చెల్లించడానికి ఉద్దేశపూర్వకంగా ఆదనపు నిధులు సమకూర్చడం జరుగలేదని శ్రీ సిద్ధారెడ్డి ఒక ప్రశ్నకు బదులు చెప్పారు. కార్యదర్శి అభిప్రాయాలకు తాము ఎప్పుడూ గౌరవయిస్తూ వచ్చామని ఆయన తెలిపే అభిప్రాయాలు పరిశీలించేవారమని శ్రీ సిద్ధారెడ్డి అన్నారు.

శ్రీ సిద్ధారెడ్డి యింకా యిలా తెలియజేశారు.:

8—12—71న క్షామనివారణ నిధులు ప్రాతిపదికగా పేరుభొట్లపాలెం పనిచేయట్టాలని నిర్ణయమైంది. నిధులకు సంబంధించి నంతవరకు ప్రభుత్వానికి ఎట్టి సంబంధం లేదు. పని నాలుగు విభాగాలను ఏకంచేసి ఒకే కాంట్రాక్టరుకు అంటే సుబ్బరామిరెడ్డికి యివ్వవలసిందని చీఫ్‌యింజనీరుకుగాని సూపరింటెండింగ్ యింజనీరుకుగాని ఎన్నడూ సూచించలేదు. ఏమంటకలిపివేస్తే, లాభదాయకమేమో నాకు తెలియదు. ఆ విషయాలు ఇంజనీరు చూస్తారు. 4—1—72 న చీఫ్ ఇంజనీరు నివేదికలో పని నాలుగు భాగాలుగా విభజించాలనే తమ పూర్వవాదాన్ని పునరుచ్చరణ చేశారు. ఆర్థిక సలహాదారుకూడా ఆ సూచన అంగీకరించారు.

కార్యదర్శి నివేదికలో చివర నిర్బన్ధంగా పేర్కొన్న అయిదు అంశాలు పరిశీలిస్తే పనికి 2.2 కోట్ల రూపాయలు ఆవుతుంది. రాజగోపాలరెడ్డి కంపెనీ కంట్రాక్టు కొనసాగిస్తే 84 లక్షల రూపాయలు అవుతుంది. టెండర్ రేట్ల అధికశాతం పని వ్యయంలో లేదా గురించి నేను ఆలోచించలేదు. ఈ విషయాలు నేను ఒక నోటులో ప్రస్తావించి టెండరులు తిరిగి పిలిస్తే తక్కువ రేట్లకు వస్తాయా అని అడిగాను.

ముందు జరిగిన సమావేశాలలో పని నాలుగు సంవత్సరాలు విస్తరింప చేయడానికి కార్యదర్శి ఎట్టి అభ్యంతరాలు చెప్పలేదు. పని నాలుగు సంవత్సరాలకు విస్తరిస్తే ఖర్చు పెరుగుతుందని కార్యదర్శి స్పష్టం చేశారు.

అంతకుముందు పని మూడు నాలుగు సంవత్సరాలు విస్తరింప చేయవచ్చునని కార్యదర్శి పేర్కొన్నారు. తుదినిర్ణయాలలోఆయన ఈ విషయాలు సూచించలేదు. అధిక రేట్లు చెల్లింపు మామూల పరిస్థితికి వ్యతిరేకమని కార్యదర్శి ఎట్టి అభ్యంతరం చెప్పలేదు ఎక్కువ రేట్లు చెల్లించడానికి అధిక నిధులు సమకూర్చమనడం సరికాదు. ఏ పరిస్థితిలో కార్యదర్శితో దాటవేయాలనే ఉద్దేశ్యం లేదు. ఆయనను లోపలికి పిలవమనే ప్రశ్నలేదు. పేరుభొట్లపాలెం సహా అన్ని పనుల సత్వరం పూర్తి చేయాలనే భావం ప్రభుత్వానికి వుంది.

సాగర్ జలాలను సత్వరం పూర్తిగా వినియోగించు కోవాలని ప్రభుత్వం ఉద్దేశ్యం. 8—12—71 న టెండరులు తిరిగి పిలువాలని సిఫారసు చేయటం నా బాధ్యత. టెండరులు చివర ఆర్థిక మంత్రి, ముఖ్యమంత్రి ఆమోదించవలసి వుంటుంది. పేరుభొట్లపాలెం కంట్రాక్టరు, స్వర్గీయ టి. సి. కృష్ణారావు చీఫ్‌ఇంజనీరుగా క్రమబద్ధం చేయడానికి ఎట్టి సంబంధం లేదు. సీనియారిటీ నిర్ణయాలకు సంబంధించి కోర్టు లావాదేవీలు మామూలుగా ఆయనతోపాటు మరికొందరి సమాధానులు కూడా అగిపోయాయి. ఆయన యిన్‌చార్జి చీఫ్ ఇంజనీర్‌గా ఉన్నారని క్రమబద్ధం చేయడానికి కంట్రాక్టు నిషయంలో ఆయనను సంప్రతించి చేయలేదు.

పేరుభొట్లపాలెం పని చేపట్టాలనే విషయంలో 22—11—71 న జరిగిన సమావేశంలో కార్యదర్శితో సహా అధికారులంతా ఏకగ్రీవ నిర్ణయం చేశారు. ఆప్పటినుండి కార్యదర్శి (శ్రీ కురేషి, నాగార్జునసాగర్) కుగాని మరెక్కడనుగాని నా వంట రాలేదు. నాలో సాగర్‌లో అతడి గ్రహంలో లేదు.

రాగానులు, నిర్బంధ అవ్యవకాలసమాలు సమయం వ్యత్యాసంపుంది. నిధులు ఉన్న నిర్బంధ అవ్యవకం పంటి పనులు తొందరగా రావు. సమాలు పనులు ఎప్పుడయినా పూర్తి చేయవచ్చు. ఎదురుకాలపు శిఖరంలో కూడా భారీపనులు చేపట్టారు.

69—70 సంవత్సరానికి ఆదనపు నిధులు సమకూర్చమనేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేసిన విజ్ఞప్తిని కేంద్రం తోసివేసింది. సాగర్ కుడి కాలువకు ఆదనంగా కోటి రూపాయలు యివ్వమనేందుగా ప్రధానమంత్రికి ముఖ్యమంత్రి లేఖ వ్రాసినా సార్థకంకాదని నారు అన్నారు. విజ్ఞప్తులను తోసివేసినా భారత ప్రభుత్వం నిధులు పంజూరు చేసిన పనులు పూర్తి చేయాలని ఉన్నాయి.

ప్రాజెక్టు పనులకు సంబంధించి 1969 నుండి 74 వరకు ప్రణాళిక కేటాయింపులు నారు తెలుసు. 20.5.71, 30.6,71 నమూనాలలో ఈనని 1971 అంతంలోగాని, 72 ప్రారంభంలోగాని చేపట్టాలని నిర్ణయించబడింది.

1972—33సంవత్సరంలోను, తరువాత సంవత్సరంలోను అధికభాగం వ్యయాన్ని భరించవలసి వుంటుంది. ప్రణాళిక కింద తక్కువ మొత్తాలు కేటాయించబడినాయని తెలుసు. కేంద్ర సహాయం అభిస్తుందని గట్టి నమ్మకం వుంది. గతానుభవాన్ని బట్టి ఆ నమ్మకం ఏర్పడింది. 75—76 సంవత్సరానికి పూర్తి చేయాలని భావించలేదు. 4—6—71న ప్రణాళిక సంఘ కార్యదర్శి కూడా ఆదనపు నిధులు గురించి సందేహం వ్యక్తం చేశారు.

ఢిల్లీలో మేము జరిపిన చర్చలు పూర్వాను భవాన్ని బట్టి ఆదనపు నిధులు రాగలవని మేము ఆశించడం సమర్థనీయమే. రాజగోపాలరెడ్డి కంపెనీ సవరించిన రేటులకు పని కొనసాగించే విషయం నా దృష్టికి తీసుకువస్తే పరిశీలింపజేసి వుండేవాణ్ణి. అదే కంట్రాక్టర్ కొనసాగిస్తే సమయం కలసివచ్చేది. రాజగోపాల్‌రెడ్డి కంపెనికి సవరించిన రేట్లకు నిబంధనల ప్రకారం కంట్రాక్టు ఇవ్వవచ్చు నేనూ నేను విచారించలేదు. సవరించిన రేట్లకు వారికి కంట్రాక్టు యిస్తే ఎంత అవుతుందో తెలియదు. వారిని కొనసాగించే విషయం నాముందు వుంచలేదు. కొత్త టెండరు పిలిచే సమయానికి టెండరు విలువ 220 లక్షల రూపాయలు. రాజగోపాలరెడ్డి కంపెనీ సవరించినరేట్లకు కొత్తగా పిలిచిన టెండరు విలువకు మధ్య వ్యత్యాసం తెలియదు. రేట్లలో అధికశాతం విషయం నాముందు వుంచారు.

1971 ఆగస్టులో దర్శి తాలూకాకి నీటి సరఫరాచేస్తామని శాసనసభలో హామీ ఇచ్చారు. నాలుగవ ప్రణాళికాంతానికి నీరు సరఫరా చేస్తామని హామీ యిచ్చానేమో తెలియదు. హామీ మాత్రం యిచ్చారు. సవరించిన అంచనాలు లేకుండా టెండరులుపిలువకూడదేమోతెలియదు.

టెండరుల విషయంలో ఆర్థిక సలహాదారు సిఫారసులను సంయుక్త కార్యదర్శి నాకు పంపారు. వాటిని ఆమోదించారు. ఈ విషయంలో కార్యదర్శికి వేరే అభిప్రాయం ఉన్నట్లు నా దృష్టికి తీసుకురాబడలేదు. అందు చేత కార్యదర్శితోసంప్రతించలేదు.17.1.71న నిధుల కొరత గురించి కార్యదర్శి పేర్కొన్నారు. ప్రణాళిక కేటాయింపులో నివారణ లేకుండా పనిచేయాలని నిర్ణయించాయి. సంయుక్త కార్యదర్శి, ఆర్థిక సలహాదారు సిఫారసుచేశారు. అందువల్ల కార్యదర్శికి నివేదించాలనే ప్రశ్న ఉత్పన్నంకాలేదు.

పైలు కార్యదర్శిని చేరకుండా దాటవేయమని ఎన్నడూ సంయుక్త కార్యదర్శికి నూచించలేదు. అలా ఆదేశాలు ఇవ్వలేదు.

1976 జూన్‌కు దర్శి తాలూకాకు నీరు యిచ్చే సమయానికి 90 పైళ్ళనుండి 121 పైళ్ళవరకు కాలువను పూర్తి చేయాలని ఆకాంక్షించాము. అయిదవ ప్రణాళికలో ఎక్కువ నిధులు వస్తాయని భావించాము.

అధికారులతో సమావేశాలలో విరుద్ధాభిప్రాయాలు రికార్డుచేయబడతాయి. చర్చ వీయాంశాలు పంపిణీ చేస్తారు. పని వ్యయం గురించే చర్చించామునాగని టెండరులు ఆమోదం గురించి చర్చించవసరంలేదు.

7—12—71 కార్యదర్శి నోట్ ఆర్థిక మంత్రి, ఉపముఖ్యమంత్రివద్దకు తీసుకుకవెళ్లవలసి వుంది. వారి పేరులు నేను కొట్టివేసి వుండవచ్చు. 8—12—71 న నా విషయం నేను ముఖ్యమంత్రితో చర్చించాను. ఆదనపు నిధులు క్షామనిధులనుండి సమకూరుస్తున్నందున పైలు ఆర్థిక మంత్రికి, ఉపముఖ్యమంత్రివద్దకు వెళ్లనవసరంలేదని వారి పేరులు కొట్టివేశాను. పైలు సంయుక్త కార్యదర్శి నాకు పంపారు. అది కార్యదర్శికి ఎందుకు వెళ్లాలి?

4—1—72 న టెండరులు తిరిగి పిలవడానికి పిలుంటుందా? తక్కువరేట్లకు టెండర్లువస్తాయా అని చీఫ్ ఇంజనీర్‌ను అడిగాను తక్కువరేట్లకు టెండరులు వస్తాయంటే ఒక నీజను పని ఆగిపోయినా నేను లెక్కచేసేవాడినికాదు.

సంయుక్త కార్యదర్శితో నేను పోసులో అనేక పనులు గురించి అడిగాను. చీఫ్ ఇంజనీర్, సూపరింటెండింగ్ ఇంజనీర్‌లకు 3 న కొంత సమాచారం అడిగితే వారినుండి ఆరవతేదీకి సమాచారం అందింది. ఇంత స్వల్ప వ్యవధిలో వారు ఏం పంపారో వివరించలేను.

మామూలుగా కంట్రాక్టర్లకు అడ్వాన్సు యిచ్చే పద్ధతిలేదు. పెద్ద కంట్రాక్టులలో ఇస్తారు. ఈ పనిలో 12 లక్షల రూపాయలు అడ్వాన్సు యిచ్చారు. ఆర్థిక సలహాదారు ఈ విషయం నిర్ణయిస్తారు. వారి సలహా పాటించాను.

కంట్రాక్టుకుమేము సొమ్ముచెల్లించటంలో జాప్యం జరిగినా వాటు పరిహారం కోరకూడదు. అట్టి తరుణంలో మేము పెద్ద మొత్తం అడ్వాన్సులు చెల్లించాము. ఇందులో నాకు అసత్య దర్శం కనిపించలేదు. కార్యదర్శి కూడా అభ్యంతరం చెప్పలేదు అని శ్రీ సిద్ధారెడ్డి చెప్పారు.

గ్రామోద్యోగుల సమస్యల సత్వర పరిష్కారానికి విజ్ఞప్తి

తాడేపల్లిగూడెం, మే 4: ఆంధ్రరాష్ట్ర గ్రామోద్యోగుల సంఘం కార్యవర్గం, పశ్చిమ గోదావరిజిల్లా గ్రామోద్యోగుల కార్యవర్గం ఏప్రిల్ 28న ఇక్కడి సమావేశమైనాయి. రాష్ట్ర సంఘం కార్యదర్శి శ్రీ డి. సత్యనారాయణ గ్రామోద్యోగుల సమస్యలు వివరిస్తూ ప్రసంగించారు.

"జీవన వ్యయం, పనిభారముకు, తగ్గట్టుగా గ్రామోద్యోగుల వేతనాలు పరిచయబడలేదని, గ్రామోద్యోగుల నియమిత కాలంలో వారిపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవటంలో స్థానికాధికారులు చట్టవిరుద్ధంగా ప్రవర్తిస్తున్నారని ఫారాలు, స్టేషనరీ, ఇవ్వకుండా, సకాలంలో పని జరగటం లేదనే నెపంతో గ్రామోద్యోగులను వేధిస్తున్నారని గత 20 సం॥లతో పోల్చి చూచితే పుడు, ఈ సంవత్సరం ప్రత్యేకంగా ఈ జిల్లాలో జరిగిన సమస్యలు, ఇదివరకెన్నడూ జరుగలేదని అయినా ప్రభుత్వాధికారుల గుర్తించకుండా నిరవధి ఉన్న జాడీలకి గ్రామోద్యోగులను బాధ్యులు చేసి, వారిపై శిక్షణా చర్య తీసుకుంటున్నారని ఆయన అన్నారు. 20 సం॥ నుండి పనిచేస్తున్న గ్రామోద్యోగులు కూడా తాత్కాలిక నెపంతో తొలగింపబడుతున్నారని యిటువంటి చర్యల వల్ల గ్రామోద్యోగులు తమ విధులను నిర్వర్తించుటకు తగిన సావకాశం లభించటం లేదని ఒక పక్క వీరి సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం చూపుతున్న జాప్యత, వేరొక పక్క స్థానికాధికారుల ప్రవర్తనలు, గ్రామోద్యోగులు ఆందోళన చేయు పరిస్థితులకు దారితీస్తున్నవని ఆయన చెప్పారు.

పరిస్థితులను సదవగాహన చేసికొని, గ్రామోద్యోగుల సమస్యలు సత్వరమే పరిష్కరించి, గ్రామీణ పరిపాలనా యంత్రాంగంలో ప్రతిష్టంభనను నివారించకుండా, సమయోచిత నిర్ణయాలు, సత్వరమే కైకొనవలెనని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

గ్రామోద్యోగులు కూడా తమ సహనాన్ని కోల్పోకుండా, రాష్ట్ర సంఘం అనుమతి లేనిదే ఎట్టి ఆందోళనలూ పూనుకోరాదని, ప్రభుత్వ ఉత్తర్వులకు వేచి ఉండవలసిన దనీ ఆయన కోరారు.

గ్రామోద్యోగుల సమస్యలు సత్వరమే పరిష్కరించాలనీ, ప్రభుత్వాన్ని కోరుతూ సమావేశంవారు తీర్మానించారు.

స్థానికాధికారుల చర్యల పట్ల నిరసన తెలియజేశారు.

గ్రామోద్యోగులు తమ భవిష్యత్తు కార్యక్రమం నిర్ణయించుకొనుటకు, 74 మేనెలలో నెల్లూరులో రాష్ట్ర సంఘ అత్యవసర సమావేశ సభ నిర్వహించి తీర్మానించినట్లు తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

నోటిఫికేషన్

1973—74 సంవత్సరమునందు పిపిసి, ఓపిసి, కోర్సులలో ప్రవేశమునకు చెందిన పి. వో. ప్రభుత్వమువారిచే నిర్వహింపబడి, గ్రూప్ "ఎ" క్రింద మెరుగుపడిన తరగతులు (అపెండిక్స్ II) యొక్క జాబితాలో

1. మండల
2. మెహతార్ (ముస్లిం)

తరగతులు కూడ చేర్చబడినవి.

పై తరగతులకు చెందిన అభ్యర్థులు పై గ్రూపుల క్రింద తమ హక్కును పొందుటకు అవసరమైన సర్టిఫికేట్లను తేది 10—5—74 సా. 5 గంటలలోగా తేదీ వారికుముందుగా దాఖలుచేయవలసిందిగా కోరబడుచున్నారు.

ప్రిన్సిపాల్,

ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, ఉస్మానియా మెడికల్ కాలేజ్, హైదరాబాద్.

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము

ప్రజాపనులు, రహదారులు - భవనములు

టెండర్ నోటీసు నం.1—74. Dt. —4—74

ఈదిగువ పేర్కొనబడిన పనికి అంచనా: కాంట్రాక్టు పద్ధతిపై శ్రీ సూపరింటెండింగు ఇంజనీయరు, రహదార్లు భవనములశాఖ, స్టేటు రోడ్ సర్కిలు, విశాఖపట్నం—13 వారిచే సీలువేసిన టెండర్లు ఆపనికి ఎదురుగా నిర్దేశింపబడిన క్లాసు కంట్రాక్టర్లనుండి కోరబడుచున్నవి. టెండరు తి. 31—5—74 సాయంత్రము 3—00 గంటల వరకు తీసుకొనబడును. అదే రోజున గం. 3—30 వి. లకు టెండర్లు తెరువబడును.

వరుస నెం.	పని పేరు	ప్రథమ ధరావతు సొమ్ము	టెండరు షెడ్యూలు అమ్మే స్థలము	టెండరు షెడ్యూలు అమ్మే తేదీ	టెండరు షెడ్యూలు ఖరీదు	పనులు పూర్తి చేయు కాలము	టెండరు షెడ్యూలు అమ్మే తేదీ నుండి ఏ తరగతికి వర్తించబడింది
1.	విజయనగరము సమీపమలోనున్న కోరుకొండ వద్ద సైనిక్‌స్కూల్ వద్ద ఇన్‌ఫ్రక్చనల్ బ్లాకు భవనము నిర్మాణము.	రు. 6150	ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, రహదార్లు మరియు భవనములశాఖ, విశాఖపట్నం—2.	రు. 4100	రు. 103	12 మాసములు	I, II మరియు III వ తరగతి
2.	పద్మసాభం — కొండ్యాలోడ్డులో కి.మీ. 12.20నుండి26.30. వరకు వాటర్ బౌండ్ మెకడమ్: రిన్యూలు, మరియు పద్మనాభం విలేజిలిమిట్స్‌లో తారు రోడు వేయుటకు.	రు. 3000	ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, రహదార్లు, భవనములశాఖ, విశాఖపట్నం—7.	రు. 2450	రు. 51.50	12 మాసములు	—టి—

టెండరు పత్రముల కొరకు ధరకాస్తులను శ్రీ సూపరింటెండింగు ఇంజనీయరు, రహదార్లు, భవనములశాఖ, విశాఖపట్నం—13 వారికి పంపుచూ వాటితో పాటు చలాను నిర్లక్షింపబడిన మొత్తమునకు పి. డబ్ల్యు. III అదర్ రిమునెరేషన్సు జమకు పైన పేర్కొనబడిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీయరు వారికి జమచేసి దానితో నమోదు చేయబడిన కంట్రాక్టరు ధృవ పత్రములను పంపుచు తి. 22—5—74 సాయంత్రము 5 గం. లలోపున చేరునట్లు పంపవలెను. టెండరు పత్రములు తి. 28—5—74న శ్రీ సూపరింటెండింగు ఇంజనీరు, రహదార్లు భవనములశాఖ, విశాఖపట్నం—13 నుండి పొందవచ్చును. శ్రీ సూపరింటెండింగు ఇంజనీరు వారు ఏ కారణము చేతనైనను ఆశించిన విధముగా నిరూపించ నవసరము లేకయే తమ యిష్టమును బట్టి ఏ టెండరునను తిరస్కరించుటకు అధికారము పొందియున్నారు.

ఎట్టిపరిస్థితులలోను టెండరు పత్రములకొరకు జమచేసిన సొమ్ము వాపసుచేయబడదు.

(సం) యస్. హనుమంతరావు,

సూపరింటెండింగు ఇంజనీయరు,

రహదార్లు, భవనముల శాఖ,

విశాఖపట్నం—13.

రుచికి! సువాసనకు!!

వెరుమల పరిమళ

వక్క పొడి నే

ఎల్లప్పుడు వాడండి

తయారీదారులు

తిరుమల నట్‌పాడర్ మాన్యుఫ్యాక్చరింగ్ కం॥

మచిలీపట్నం

నీర్ణ రోగులకు ఉత్తమ సిద్ధ వైద్యము

సరి బీజము (బుడ్డ)



లకు, అచ్చటి వరములు ఈ హనతలే అంగము చిత్తస్థైర్యత లోపము కాలములో అతం లృప్తి. మూత్రవ్యాధి అనకేషన్ లేకుండా నమ్మకంగా చేయబడును. స్వయంగా రుంది

శ్రీ బాలాజీ వైద్యశాల,

డా. దేవర, టి. బి. రోడ్, ఫోన్: 551, తెనాలి.

బ్రాంచి: 9డి, శివాజీస్ట్రీట్, మద్రాస్—17.

సెక్సు హాస్పటల్

దురభ్యాసాలకు లోనై దాంపత్య సౌఖ్యం అనుభవించ లేనివారు వెంటనే సంప్రతించండి!

డా॥ A. పూర్ణచంద్రరావు

(సెక్సు స్పెషలిస్టు) N.D.F.N.F.U(CEYLON) R.A.M.P.

నవజరుపేట, మ్యూజియం రోడ్, విజయవాడ-2 (A.P.)



A పెద్దలకు మాత్రమే

దర్శక-నిర్మాత: ఆదర్శ పూర్ణ ఫిలింస్ ప్రయివేట్

మే 10 విడుదల

ఉదయం ఆటలో ప్రారంభం!

గా॥, 12 లలో ఉదయం ఆటలు కలవు

విజయవాడ... మేనక AC

బెజ్‌వాడ..... మధురమహల్

గుంటూరు... నాజ్ అప్సర AC

రాజమండ్రి... అప్సర

ఆదర్శ ఆర్ట్స్

గుప్తజ్ఞాన

ఈస్ట్‌మన్ కలర్ - హిందీ

*ఇండియాలో 20 లక్షల మంది భయంకరమైన సుఖవ్యాధుల వల్ల నిందు బాధపడుచున్నారు

*స్త్రీ గర్భిణి వలా అవుతుంది?... గర్భంలో శిశువు వలా పెరుగుతుంది? శిశువు వలా పుడుతుంది? ప్రసవం వలా జరుగుతుంది?

*స్త్రీ పురుషుల రహస్యాంగాలు. లోపలి స్వరూపం ఎలుంటి?

*స్త్రీలలో జననేంద్రియం. పురుషులలో వీర్యగ్రంథి వలా ఏర్పడతాయి?

రైలు చక్రాలు ఆగకుండా తిరిగేందుకు

ప్రభుత్వం హామీ ఇస్తుంది:

- సమ్మె సమయంలో పనిలోకి వచ్చే కార్మికులందరికీ పూర్తి రక్షణ కల్పించటం.
- త్వరలో పనినుంచి విరమిస్తున్న వారికి ఆరువేల నుంచి పంచవర్ష కాలం వరకు సర్వీసు పొడిగించటం.
- సమ్మె సమయంలో పనిలోకి వచ్చే కార్మికులకు అడ్వాన్సు ఇంక్రిమెంట్లు ఇవ్వటం.
- సమ్మె సమయంలో పనిలోకి వచ్చే రైల్వే కార్మికుల పిల్లలకు ఉద్యోగాలివ్వటంలో ప్రత్యేకత చూపటం.
- రైలు చక్రాలు ఆగకుండా అలాగే తోడ్పడేవారికి త్వరిత గతిని ప్రమోషన్లు, ఇతర లాభాలు చేకూర్చి వారి సర్వీసుకు ప్రత్యేక గుర్తింపు ఇవ్వటం.

భారతీయ రైల్వేలు.

davp 71/ 39